WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, అక్టోబర్ 10, 2024 | సంపుటి - 21 | సంచిక 23 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Bhimavaram, Visakhapatnam, Srikakulam

21 నుంచి 27 వరకు

## మెయిన్ పరీక్షలు

- గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో 'గ్రూప్`1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్`1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి.

2లో..

2028 డిసెంబర్ వరకు

## ఉచిత బియ్యం పంపిణీ

- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన కింద ఫోర్టిఫైడ్ రైస్
- లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధి
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

వివరాలు 2లో..

రియల్ వెంచర్

## ఫోర్జరీతో అడ్వెంచర్

### ఖమ్మంలో రియల్టర్ల బరితెగింపు

- ఐఏఎస్ అధికారినీ వదలని వైనం
- ఫోర్జరీ సంతకంతో తప్పుడు డాక్యుమెంట్లు
- గ్రామీణ ప్రాంత వెంచర్ లో భారీ మోసం
- కలెక్టర్ దృష్టి సారించాలంటూ ప్రజల డిమాండ్

**ఖమ్మం రూరల్ అక్టోబరు9(నినాదం):**

ఒక సాధారణ వ్యక్తి సంతకాన్ని మరొకరు పెట్టడమే నేరమవుతుంది... అలాంటిది ఓ ఐఏఎస్ అధికారి సంతకాన్నే ఫోర్జరీ చేయడం అంటే అది అత్యంత సాహసమే. ఒక భూమిలో వెంచర్ నిర్వహించాలంటే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవాల్సి ఉంటుందన్న విషయం తెలిసిందే.. ఆర్డీవో సదరు వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేస్తూ సర్టిఫై చేస్తేనే అందులో రియల్ ఎస్టేట్ చేసే వీలుంటుంది.. అయితే జిల్లా కేంద్రానికి అనుకుని ఉన్న ఖమ్మం రూరల్ మండలంలోని ఓ గ్రామంలో ఇటీవల వేసిన వెంచర్ నిర్వాహకులు ఏకంగా ఒక ఐఏఎస్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసి తప్పుడు ల్యాండ్ కన్వర్షన్ ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు.. ఆ తర్వాత మా వెంచర్ కు కన్వర్షన్ పూర్తయిందంటూ ఎంచక్కా ప్రచారం చేసుకొని ప్లాట్లను విక్రయించేశారు... కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగిన చందంగా వ్యవహరిస్తే తమ గుట్టు రట్టు కాదనుకున్నారో ఏమో... ఎప్పటికైనా పాపం పండి తీరుతుందని గ్రహించలేకపోయారు. ఇప్పుడు ఆ నకిలీ ధ్రువ పత్రాలు "నినాదం" చేతికి చిక్కాయి.. ఈ అక్రమ బాగోతంపై

"నినాదం" ప్రత్యేక కథనం..



To

PANCHAYAT SECRETARY

KHAMMAM (R), KHAMMAM (D)

### ఫోర్జరీకి బరితెగింపు..

లక్షలు... కోట్లలో సాగే రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డబ్బులు గడించేందుకు వ్యాపారులు ఎంతకైనా తెగించడానికి చూస్తూనే ఉన్నాం. గతంలో జిల్లా కేంద్రంగా వ్యాపారుల కిడ్నాప్ లు, హత్యలు చోటు చేసుకోవడం కొత్తేమీ కాదు. కానీ ఇప్పుడు అలాంటివి అవుడేట్ అయిపోయాయి.. ఇప్పుడంతా నయా దందా కొనసాగుతోంది. అంది వస్తున్న సాంకేతిక పరిజ్ఞానంతో రియల్ ఎస్టేట్ లోనూ నయా మోసాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో ఖమ్మం రూరల్ మండలంలోని ఓ గ్రామంలో ఒక రియల్ ఎస్టేట్ బడా బాబు ఒక అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసేందుకు తెగించాడు. అతను ఫోర్జరీ చేసింది గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం అనుకుంటే పొరపడినట్లే.. ఒక రియాల్టర్ ఏకంగా ఆర్డిఓ హోదాలో కూర్చొని ఉన్న ఒక ఐఏఎస్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసేసాడు.. తాను వెంచర్ వేసిన ఏడెకరాల వ్యవసాయ భూమిని వ్యవసాయతర భూమిగా చూపించేందుకు నయా పైసా ఖర్చు లేకుండా ఎంచక్కా ఆర్డీవో స్థాయి అధికారి సంతకాన్నే ఫోర్జరీ చేసి నకిలీ ధృవపత్రాలను సృష్టించేశాడు. ఆ పత్రాలను చూపిస్తూ ప్లాట్లను అమ్మేసుకొని లక్షల సొత్తును జేబులో వేసుకుంటున్నాడు..



## ఆపరేషన్ గుడుంబా

నినాదం ఎఫెక్ట్

### నినాదం కథనంతో కదిలిన అధికార యంత్రాంగం

- సారా స్థావరాలపై పోలీస్, ఎక్సైజ్ అధికారుల సంయుక్త దాడులు
- ఏకకాలంలో 21కేసులు, అదుపులో 25మంది నిందితులు
- 3,170లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- 180 లీటర్ల గుడుంబా స్వాధీనం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

దసరా పండుగ సమీపిస్తున్న వేళ పోలీసులు, ఎక్సైజ్‌శాఖ అధికారులు గుడుంబా ఆపరేషన్‌కు శ్రీకారం చుట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులుచేసి 3,170 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 180 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకోవడంతో పాటు 25 మంది నిందితులను అదుపులోకి తీసుకుని 21కేసులు నమోదుచేసినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాలతో జిల్లాలో

తరువాయి2లో





24 గంటల్లో

## వన్ మెన్ కమిషన్

- 60 రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- ఆ తర్వాతే కొత్త నోటిఫికేషన్లు
- ఎస్సీ వర్గీకరణ అమలుకు సీఎం నిర్ణయం

**హైదరాబాద్,అక్టోబర్ 9(నినాదం):** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు.

2లో..



కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లే

## ఉద్యోగాలు రాలే

### సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డిఎస్సీ నియాక పత్రాల అందచేతలో సిఎం రేవంత్

**సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు. కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు.**

**హైదరాబాద్,అక్టోబర్ 9(నినాదం):**

డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు,

02

కాంగ్రెస్‌కు కలసి రాని

## ఒంటరి పోరు

### కూటమి పోటీతోనే మంచి ఫలితాలు

### విధానాలు మార్చుకుంటేనే కాంగ్రెస్‌కు భవిష్యత్

**న్యూఢిల్లీ, నినాదం:**

హిందీ హార్ట్‌ల్యాండ్‌గా పేరుగాంచిన ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ నేటికీ పట్టు సాధించలేకపోతోంది. గత పదేళ్లలో చత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అధికారం అందినా ఐదేళ్ల తర్వాత రెండోసారి గెలుపొందలేక పోయింది. ఇందుకు కారణాలను ఆ పార్టీ విశ్లేషించుకోవడం లేదు. కేవలం ఇవిఎంలపైననో లేదా మోడీపై ననో విమర్శలు చేస్తూ తప్పించుకోవడం కుదరదు.

04



హర్యానా ఫలితాలను

## విశ్లేషిస్తున్నాం

### జమ్మూకశ్మీర్ ప్రజలకు కృతజ్ఞతలు

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన కాంగ్రెస్ నేత రాహుల్

**న్యూఢిల్లీ, నినాదం :** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ హరియాణా లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఫలితాలపై ఆ పార్టీ అనుమానాలు వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ హరియాణాలో పరాజయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

04



ఎపిలో కొత్త వైద్య కళాశాలలకు

## నీతి ఆయోగ్ సానుకూలం

- 12 కళాశాలలకు దశలవారీగా విజిఎఫ్ ఇచ్చేందుకు అంగీకారం
- నీతి ఆయోగ్ సభ్యుడు వినోద్ పాల్‌తో మంత్రి సత్యకుమార్ చర్చలు

**న్యూఢిల్లీ, నినాదం:**

రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండిరగ్ ఇవ్వడంపై నీతిఆయోగ్ సానుకూలంగా స్పందించింది. రెండు మూడు దశల్లో 12 వైద్య కళాశాలలకు వీజీఎఫ్ ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. వీజీఎఫ్‌పై నీతి ఆయోగ్ సభ్యుడు వినోద్ పాల్‌తో మంత్రి సత్యకుమార్ దిల్లీలో చర్చలు జరిపారు. ప్రతి వైద్య కళాశాల నిర్మాణానికి రూ.500 కోట్ల వ్యయం అవుతుందని, ఇందులో నిర్వహణ వ్యయమే రూ.200 కోట్లు అవుతుందని అంచనా.

రైతుబంధు నిధులు కాజేసిన

## లేడీ తహసీల్దార్

### అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపిన పోలీసులు

**సూర్యాపేట, నినాదం:**

సూర్యాపేట జిల్లా హుజుర్‌నగర్‌లో రైతుబంధు కుంభకోణం వెలుగుచూసింది. తహసిల్దార్ జయశ్రీని అరెస్ట్ చేసి.. 14 రోజులు రిమాండ్ తరలించారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లా అనుముల తాసిల్దార్ గా పనిచేస్తున్న జయశ్రీ గతంలో హుజూర్నగర్ తాసిల్దార్ గా పని చేశారు. ఆమె, ధరణి ఆపరేటర్ జగదీష్ తో కలిసి రైతుబంధు నిధులు కొట్టేసింది. వారిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ లోకి తీసుకున్నారు. హుజూర్నగర్, బూరుగడ్డ రెవిన్యూ



హామీలకు పైసలు లేకున్నా

## మూసీ ముచ్చటేందో

### ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

### రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబర్ 9(నినాదం):**

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

2లో..



# ఆపరేషన్ 'గుడుంబా'..

గుడుంబా స్థావరాలపై పోలీసు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా ఏక కాలంలో దాడులు నిర్వహించి 2,320 లీటర్ల బెల్లం పానకం ధ్వంసంతో పాటు 124 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారికి ఉపయోగించే వివిధ పాత్రలను స్వాధీనం చేసుకొని, 18 మంది నిందితులను అదుపులోకి తీసుకుని 13కేసులు నమోదు చేశారు. దసరా పండుగ సందర్భంగా పల్లెల్లో గుడుంబా గుప్పు మంటుందనే, గుడుంబా, నాటుసారా తయారు, రవాణాపై ఈ నెల 7న ద'సారా' వస్తోంది అనే శీర్షికన నినాదం దినపత్రికలో ప్రధాన పేజీలో ప్రచురితమైన కథనానికి జిల్లా పోలీస్, ఎక్సైజ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు పోలీస్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేశారు. అలాగే ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలాసన్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ వరంగల్ అంజన్ రావు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ శ్రీనివాస్, కాటారం డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం ఎక్సైజ్ స్టషన్ పరిధిలోని 5 మండలాలలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం. లింగాచారి ఆధ్వర్యంలో ఏకకాలంలో పలిమెల, సర్వాయిపేట, సూరారం, పంకెన, నిమ్మగూడెం, పెగడపల్లి, గంగారం, గంట్ల కుంట, కాళేశ్వరం, కన్నెపల్లి గ్రామాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి 08 కేసులు నమోదు చేసి 7 మంది నాటు సారా నిర్వాహకులను అరెస్ట్ చేసి 56 లీటర్ల నాటు సారాయి, 30 కిలోల చక్కర స్వాధీనం చేసుకొని, 850 లీటర్ల పానకంను ధ్వంసం చేశారు. ఈ క్రమంలో అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. గుడుంబా వల్ల అనేక నష్టాలున్నాయని, గుడుంబా వల్ల అనారోగ్యం సంభవించడంతో పాటు, ప్రాణాలు పోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు గుడుంబా స్థావరాల వివరాలు, తయారీదారుల సమాచారం పోలీసులకు, ఎక్సైజ్ అధికారులకు అందించాలని, ప్రభుత్వం గుడుంబా విషయంలో చాల సిరియస్ గా ఉందని, గుడుంబా నిర్మూలనకు ప్రజలు సహకారం అందించాలని కోరారు. ఈ దాడుల్లో చిట్యాల, భూపాలపల్లి, కాటారం సిఐలు మల్లేష్, నరేష్ కుమార్, ఎక్సైజ్ అధికారులు, రమ్యారెడ్డి, రాజ సమ్మయ్య కిష్టయ్య, షేక్ రబ్బానీతో పాటు పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటల్లో వన్ మెన్ కమిషన్

నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగో సారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు

అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్`1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్`1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్`1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్`1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లీష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్`1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

## హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో

.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

## ఎపిలో కొత్త వైద్య కళాశాలలకు నీతి ఆయోగ్ సానుకూలం

నీతి ఆయోగ్ దృష్టికి మంత్రి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్మిస్తోన్న 12వైద్య కళాశాలలకు ఎంతమేర వీజీఎఫ్ ఇస్తారనేది మాత్రం వేచి చూడాల్సి ఉంది. ప్రస్తుతం నాబార్డు నిధులతో నిర్మిస్తోన్న ఈ వైద్య కళాశాలల నిర్మాణానికి రాష్ట్ర వాటాగా గత ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవడంతో పనులు అసంపూర్తిగా ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. దీంతో ఈ ఏడాది కొన్ని కళాశాలల్లో వైద్య విద్యా కోర్సులు ప్రారంభమయ్యేందుకు కూడా వీలు లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో రెండు మూడు దశల్లో వీజీఎఫ్ ఇవ్వాలని నీతి ఆయోగ్ సిఫారసు చేసే అవకాశం కనబడుతోంది.

# రియల్ వెంచర్.. ఫోర్జరీతో అడ్వెంచర్

**మొదటిపేజీ తరువాయి**

ఖమ్మం జిల్లా కేంద్రానికి పక్కనే ఉన్న రఘునాధపాలెం మండలం తో పాటు ఇటు పక్కన ఉన్న ఖమ్మం రూరల్ మండలంలోనూ రియల్ ఎస్టేట్ కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు వేసిన యజమానులు కోట్లకు పడగెత్తారంటే ఆశ్చర్యం లేదు. ప్రధానంగా ఖమ్మం రూరల్ మండలంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ మండలంలోని గ్రామాల్లో పచ్చని పంట పొలాలు సైతం ఇప్పుడు రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారిపోతున్నాయి. దీంతో రియల్ వ్యాపారులు అక్రమం, సక్రమం అనే పట్టింపే లేకుండా వ్యాపారాన్ని "మూడు ఎకరాలు.. ఆరు వెంచర్లు" అన్నట్లుగా సాగిస్తున్నారు... ఈ క్రమంలో అడ్డుగా ఉన్న ప్రభుత్వ నిబంధనలు సైతం కాలరాస్తున్నారు. సర్కారు నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాలంటే గ్రామపంచాయతీ నుంచి లే అవుట్ పర్మిషన్ తో పాటు ఆర్డిఓ నుంచి ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్లు తీసుకోవాల్సి ఉంటుంది. వెంచర్ల యజమానులు వీటిని పొందితేనే ప్లాట్లు కొనుగోలు చేసిన లబ్ధిదారులకు ఆపై తీసుకునే అనుమతులు సులభంగా వస్తాయి. అయితే వెంచర్ల నిర్వాహకులు తమ వద్ద నుంచి చేయి మారితే చాలన్నట్లు వివరిస్తున్నారు. కొనుగోలు చేసిన ప్లాట్ల నిర్వాహకులు ఎన్ని ఇబ్బందులు పడితే తమకెందన్నట్లు తమ పని తాము చేసుకోపోతున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల్లో గండికొడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని సాగిస్తూ వారు కోట్లకు పడగెత్తుతున్నారు. ఇందుకోసం ఎంతకైనా బరితెగించడానికి సిద్ధపడుతున్నారు. నకిలీ పత్రాలను సైతం సృష్టించి కొనుగోలుదారులను బురిడీ కొట్టించేందుకు సిద్ధమవుతున్నారు.

### ఎంతటి ఘనుడైన దొరికి పోవాల్సిందే...!!

హత్య చేసిన వాడు ఎంత తెలివిగా చేసిన సంఘటన స్థలంలో ఏదో ఒక ఆధారాన్ని పోలీసులకు బద్రి వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. పాపం తన వెంట వస్తుందన్న సూక్తి ఆధారంగా ఇలా ఎన్నో కేసులు బట్టబయలు కావడానికి చూస్తూనే ఉన్నాం. అలాగే ఐఏఎస్ అధికారి సంతకం అయితే ఫోర్జరీ చేయగలిగిన సదరు రియల్ వ్యాపారి డాక్యుమెంట్లో మార్పులు చేయడం మాత్రం మరిచాడు. అదెలాగంటే వ్యవసాయ భూమిని సాధారణంగా ఎకరాల్లో, గుంటల్లో కొలవడం పరిపాటి. అయితే ల్యాండ్ కన్వర్షన్ పూర్తయిన తర్వాత ఆ భూమిని గజాల్లో మాత్రమే కొలుస్తారు. రెవెన్యూ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేసిన రియల్ బాబు ఈ చిన్న విషయాన్ని మాత్రం ఆధారంగా వదిలిపెట్టాడు. దీంతో కన్వర్షన్ పూర్తయినట్లు చూపించిన ఆ ఫైల్ లో ఎకరాలు, గుంటల్లోనే ఆ భూమి వివరాలు ఉండడం విశేషం. ఈ ఒక్క అంశం దగ్గరే దొంగ దొరికిపోయాడు.

**ఇలా తప్పుడు సంతకాలతో ఐఏఎస్ని సైతం ఏ మరిచిన నకిలీ డాక్యుమెంట్లు ఇప్పుడు "నినాదం" చేతిలో ఉన్నాయి..**

తరువాయి భాగం రేపటి సంచికలు....

# కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లే ఉద్యోగాలు రాలే

**మొదటిపేజీ తరువాయి**

అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొరివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ పాల్గొన్నారు.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

న్యూఢిల్లీ, నినాదం:

పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్ధక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

## రైతుబంధు నిధులు కాజేసిన లేడీ తహసిల్దార్

పరిధిలో 36.23 ఎకరాలకు ధరణి ద్వారా పాసుపుస్తకాలు పొంది రైతుబంధు నిధులు కాజేశారు. మొత్తం రూ.14,63,004 రైతుబంధు నిధులు తహసిల్దార్, ధరణి ఆపరేటర్ కలిసి దారి మళ్లించారు. తహసిల్దార్ జయశ్రీ ధరణి ఆపరేటర్ జగదీష్ బంధువుల పేరిట 2019 పట్టాదారు పాసుబుక్కులు జారీ చేసింది. తహసిల్దార్, పట్టాదారులు రైతుబంధు డబ్బులను సగం సగం పంచుకున్నారు.


**కెనరా బ్యాంక్** – భారత ప్రభుత్వ రంగ సంస్థ – సిండికేట్ Syndicate

మౌలాలి బ్రాంచ్, రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్. ఫోన్: 040-23208655/ 8332940061 ఈమేల్ / Email : rohyd3rec@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు):- కె. అమరేందర్ రెడ్డి, ఇం.నెం. 1-15, తుర్కగూడ, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్.
హామీదారు: శ్రీ దాస్యం కపిల్ దేవ్, ఇం.నెం.: 2-4-50/3/6, నాగోల్ క్రాస్ రోడ్స్ దగ్గర, నాగోల్, హైదరాబాద్.
డియర్ సర్/మేడమ్
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.
తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యూడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణ తేదికి ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 19.04.2024తో కెనరా బ్యాంక్, మౌలాలి బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం రూ.66,70,101.35 (రూపాయలు అరవై ఆరు లక్షల డెబ్బై వేల నూట ఒక్కటి మాత్రమే) + దానిపై 19.04.2024 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వ్యయాలు వగైరాతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 23.09.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు నినాదం (తెలుగు) మరియు సౌత్ ఇండియా టైమ్స్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 28.09.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది నాటికి రూ.71,28,798.61/- (రూపాయలు డెబ్బై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఏడు వందల తొంభై ఎనిమిది మరియు పైసలు అరవై ఒక్కటి మాత్రమే) + తేది: 30.09.2024 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
SARFAESI యాక్ట్‌లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 30.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్** – భారత ప్రభుత్వ రంగ సంస్థ – సిండికేట్ Syndicate

మౌలాలి బ్రాంచ్, రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్. ఫోన్: 040-23208655/ 8332940061 ఈమేల్ / Email : rohyd3rec@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు):- శ్రీమతి ఓనమాల మహేశ్వరి, ఇం.నెం. ఎ-267 హెచ్‌సిఎల్ టౌన్‌షిప్ మల్లాపూర్ సికింద్రాబాద్-500062
హామీదారు: 1. వాల్మీకి భారతి, ఇం.నెం. 8-178/4, ఉదయ్ నగర్, బంజారాహిల్స్ హైదరాబాద్- 500034. 2. వేముల సువర్ణ భర్త వి. ఆనంద్ కుమార్, ఇం.నెం. 3-7-65/21, జనప్రియ కాలనీ దగ్గర, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500060.
డియర్ సర్/మేడమ్
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.
తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యూడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణ తేదికి ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 19.04.2024తో కెనరా బ్యాంక్, మౌలాలి బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం రూ.81,49,041.00 (రూపాయలు ఎనభై ఒక్క లక్షల నలభై తొమ్మిది వేల నలభై ఒక్కటి మాత్రమే) + దానిపై 19.04.2024 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వ్యయాలు వగైరాతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 23.09.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు నినాదం (తెలుగు) మరియు సౌత్ ఇండియా టైమ్స్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 28.09.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది నాటికి రూ.87,09,443.70 (రూపాయలు ఎనభై ఏడు లక్షల తొమ్మిది వేల నాలుగు వందల నలభై మూడు మరియు పైసలు డెబ్బై మాత్రమే) + తేది: 30.09.2024 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
SARFAESI యాక్ట్‌లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 30.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**కెనరా బ్యాంక్** – భారత ప్రభుత్వ రంగ సంస్థ – సిండికేట్ Syndicate

సైదాబాద్ బ్రాంచ్, రీజినల్ ఆఫీస్ సౌత్, రికవరీ సెక్షన్, హైదరాబాద్. ఫోన్: 040-23208655/ 8332940061 ఈమేల్ / Email : rohyd3rec@canarabank.com

**SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు**

దిగువ వారికి: రుణగ్రహీత(లు):- 1. మెస్సర్స్ శ్రీ శక్తి మినరల్స్, ఇం.నెం:16-2-740/27, కళ్యాణ్ నగర్, అస్మాన్‌ఘడ్, గడ్డిఅన్నారం, రంగారెడ్డి, హైదరాబాద్-500060. 2. శ్రీ ఎస్. శ్రీధర్ రెడ్డి తండ్రి శ్రీ ఎస్ వెంకట్ రెడ్డి, ఇం.నెం.8-7-89, ప్లాట్ నెం.214, టీచర్స్ కాలనీ ఫేజ్ 2, బిఎస్ రెడ్డి నగర్, సరూర్ నగర్, కర్మన్‌ఘాట్, కె.వి. రంగారెడ్డి, హైదరాబాద్-500079. 3. శ్రీ లత నల్లబోలు కేరాఫ్ శ్రీ కృష్ణ రెడ్డి కంతకట్ల, ఇం.నెం. 10-1-93, బి బ్లాక్ జి05,, మాధవరం సెరెనిటీ, లింగోజిగూడ, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500035. 4. శ్రీ కొత్త రాజేందర్ రెడ్డి తండ్రి శ్రీ కొత్త బుచ్చి రెడ్డి, ఇం.నం. 16-2-740/27, కళ్యాణ్ నగర్, ఎ పి ఎ యు కాలనీ పార్క్ దగ్గర, గడ్డి అన్నారం, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500060. 5. శ్రీ ఎద్ల రజిత భర్త శ్రీ నల్లబోలు శ్రీధర్ రెడ్డి, ఇం.నెం. 8-7-89/214, టీచర్స్ కాలనీ ఫేజ్ 2, బిఎస్ రెడ్డి నగర్, సరూర్‌నగర్, కర్మన్‌ఘాట్, కె వి రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ-500079.
డియర్ సర్/మేడమ్
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) క్రింద విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు ప్రకటన.
తెలంగాణ రాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనీయ హై కోర్టు, జ్యూడికేచర్, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో గల ప్రతిపాదనను సమ్మతించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణ తేదికి ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
తేది: 10.07.2024తో కెనరా బ్యాంక్, సైదాబాద్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ ప్రకారం రూ.2,34,09,137/- (రూపాయలు రెండు కోట్ల ముప్పై నాలుగు లక్షల తొమ్మిది వేల నూట ముప్పై ఏడు మాత్రమే) + దానిపై 10.07.2024 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వ్యయాలు వగైరాతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కానీ సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 24.09.2024 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు తెలుగు ప్రభ (తెలుగు) మరియు ఇండియన్ మెయిల్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 28.09.2024న ప్రచురించినారు.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం తేది నాటికి రూ.1,73,47,416 (రూపాయలు ఒక కోటి డెబ్బై మూడు లక్షల నలభై ఏడు వేల నాలుగు వందల పదహారు మాత్రమే) + తేది: 30.09.2024 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసింగా కోరుతూ, ఇదియే ఆఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవల్సిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) సంబంధిత సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకమునుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.
SARFAESI యాక్ట్‌లోని 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనగలరు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ ఆస్తిని విడిపించుకొను హక్కులను నిలిపివేయబడును.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 30.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**POST OFFER PUBLIC ANNOUNCEMENT TO THE PUBLIC SHAREHOLDERS OF**

**HYPERSOFT TECHNOLOGIES LIMITED**

Corporate Identification Number (CIN): L29309TG1983PLC003912 Registered Office: Flat No. 28, Goyal Society, Moti Valley, Tirmulgerry, Secunderabad-500015,Tel: 040-27744413; Email: info@hypersoftindia.net ; Website: http://www.hypersoftindia.com

Open offer for acquisition of up to 11,05,442 Equity Shares of INR 10 each at an Offer Price INR 11 each per Equity Share representing 26% of Voting Share Capital of the Company payable in Cash to the public shareholders of the Target Company by Mr. Narra Purna Babu ("Acquirer-1") and Mr. Sudhakara Varma Yarramraju ("Acquirer -2"), pursuant to and in compliance with the provisions of SEBI (SAST) Regulations.

This Post offer Advertisement is being issued by CIL Securities Limited, the Manager to the offer, on behalf of Acquirers, pursuant and in compliance with the provision of Regulation 18(12) and other applicable provisions of SEBI (SAST) Regulation, 2011.

This Post offer Advertisement should be read in conjunction with a) Public Announcement ("PA") dated 7th June, 2024 b) Detailed Public Statement ("DPS") dated 14th June, 2024 c) Draft Letter of Offer ("DLOF") dated 24th June, 2024 d) Letter of Offer ("LOF") dated 10th September, 2024 e) Recommendation of Independent Directors of the Target Company published in the Newspapers on 13th September, 2024 and f) Pre-offer Advertisement cum Corrigendum published in the Newspapers on 17th September, 2024, together referred as "offer documents". The Detailed Public Statement with respect to the aforementioned offer made by the Manager to the Offer on behalf of the Acquirers was published in (i) Business Standard (English) (all editions), (ii) Business Standard (Hindi) (all editions) and (iii) Ninadam (Telugu) (Hyderabad Edition) and (iv) Mumbai Lakshadweep (Marathi) (Mumbai Edition), on 14th June, 2024.

1. Name of the Target Company: Hypersoft Technologies Limited
2. Name of the Acquirers: Mr. Narra Purna Babu ("Acquirer-1") and Mr. Sudhakara Varma Yarramraju ("Acquirer -2")
3. Name of the Manager to the offer: CIL Securities Limited
4. Name of the Registrar to the offer: CIL Securities Limited
5. Offer details:
a) Date of Opening of the offer: 19th September, 2024
b) Date of Closure of the Offer: 3rd October, 2024
6. Date of Payment of Consideration: 8th October, 2024
7. Details of the Acquisition:

| S.no | Particulars | Proposed in the Offer Document | Actuals |
|---|---|---|---|
| 7.1 | Offer Price | INR 11 (Rupees Eleven only) | INR 11 (Rupees Eleven only) |
| 7.2 | Aggregate number of shares tendered | 11,05,442* | 100 |
| 7.3 | Aggregate number of shares accepted | 11,05,442* | 100 |
| 7.4 | Size of the Offer (Number of shares multiplied by offer price per share) | INR 1,21,59,862 | INR 1,100 |
| 7.5 | Shareholding of the Acquirers before Agreements/ Public Announcements | NIL | NIL |
| 7.6 | Shares Acquired by way of Agreement<br>• Number<br>• % of Fully Diluted Equity Share Capital | <br>20,34,440<br>47.85% | <br>20,34,440<br>47.85% |
| 7.7 | Shares Acquired by way of Open Offer<br>• Number<br>• % of Fully Diluted Equity Share Capital | <br>11,05,442*<br>26.00% | <br>100<br>0.01% |
| 7.8 | Shares acquired after Detailed Public Statement<br>• Number of shares acquired<br>• Price of the shares acquired<br>• % of the shares acquired | <br>NIL<br>NA<br>NA | <br>NIL<br>NA<br>NA |
| 7.9 | Post offer shareholding of Acquirers<br>• Number of Equity Shares<br>• % of Fully Diluted Equity Share Capital | <br>31,39,882*<br>73.85% | <br>20,34,540<br>47.85% |
| 7.10 | Pre & Post offer shareholding of the Public<br>• Number of Equity Shares<br>• % of Fully Diluted Equity Share Capital | Pre-Offer: 22,16,960, 52.14%<br>Post-Offer: 11,11,518*, 26.14% | Pre-Offer: 22,16,960, 52.14%<br>Post-Offer: 22,16,860, 52.14% |

***Assuming full acceptance in Offer.**

8. The Acquirers accepts full responsibility for the information contained in this Post Offer Advertisement and also for the fulfillment of their obligations as laid down by SEBI (SAST) Regulations, 2011.
9. A copy of this Post Offer Advertisement will be available on the websites of SEBI, BSE and at the registered office of the Target Company.

Capitalized terms used in this advertisement, but not defined herein, shall have the same meanings assigned to such terms in the PA, DPS and the Letter of Offer.

**Issued by Manager to the Offer on behalf of the Acquirers**

**MANAGER TO THE OFFER**
**CIL SECURITIES LIMITED**
**CIN:** L67120TG1989PLC010188
**SEBI Registration No:** INM000009694
214, Raghava Ratna Towers, Chirag Ali Lane, Abids, Hyderabad – 500001
**Contact Person:** Ms. Purva Singh
**Tel:** +91-040-69011111/1158
**Website:** https://www.cilsecurities.com
**Investor Grievance Email ID:** secretary@cilsecurities.com

Sd/- Mr. Narra Purna Babu ("Acquirer-1")

Sd/- Mr. Sudhakara Varma Yarramraju ("Acquirer -2")

Place: Hyderabad
Date: 10th October, 2024

Omnistar/Oct/24

# ఓడిపోతే ఇవిఎంలది తప్పా?

సంపాదకీయం

హర్యానా, జమ్ముకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. హర్యానాలో బిజెపి హ్యాట్రిక్ విజయం సాధించగా కాశ్మీర్‌లో ఇండియా కూటమి గెలిచింది. ఎన్‌సితో పొత్తు ద్వారా కాశ్మీర్‌లో కాంగ్రెస్ కొన్ని సీట్లు సాధించుకో గలిగింది. ఇక హర్యానాలో గెలుస్తారని సర్వేలు చెప్పినా..అనూహ్యంగా బిజెపి పుంజుకుని విజయం సాధించింది.ఇంతవరకు బాగానే ఉన్నా..మరోమారు కాంగ్రెస్ తన అనుమానాలను బయటపెట్టింది. ఇవిఎంల ట్యాంపరింగ్ అంటూ పాత పాట పాడిరది. కాశ్మీర్‌లో కూడా ట్యాంపరింగ్ జరిగివుంటే బిజెపి గెలిచేది. హర్యానాలో ట్యాంపర్ చేసిన బిజెపి,కాశ్మీర్‌ను మాత్రం వదులుకుంటుందా అన్నదే ప్రశ్న. కాంగ్రెస్ ఆరోపణలు చేస్తే రెండు రాష్ట్రాలపై చేయాలి. వారు గెలిచిన కర్నాటక, తెలంగానల పైనా చేయాలి. కానీ గెలిచిన చోట వదిలి ఓడిన చోట ట్యాంపరింగ్ అంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరు. పదేళ్ల యూపిఎ పాలన అంతా ట్యాంపరింగ్ గెలుపుతో నడిచిందా అన్నది కూడా కాంగ్రెస్ చెప్పాలి. ట్యాంపరింగ్ అనుమానాలపై ఇప్పటికే నివృత్తి జరిగింది. ఇసి పలు సందర్భాల్లో వాటిని ఎలా వినియోగిస్తున్నదీ వివరించింది. టెక్నికల్ టీమ్ వాటిని సరిచూసింది. ఈ క్రమంలో ఇవిఎంలపై అనుమానాలను మాత్రం బిజెపి కొట్టి పారేస్తోంది. సాంకేతికత అభివృద్ధి చెందిన తరుణంలో దీనిపై అనుమానాలు అక్కర్లేదు. ఇవిఎంల ట్యాంపరింగ్ పై అనుమానాలు వ్యక్తం చేస్తూ..తమను ప్రజలు తిరస్కరించారన్న నిజాన్ని కాంగ్రెస్ అంగీకరించడం లేదని అందరూ గుర్తుంచుకోవాలి. గతంలో అనేకమార్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ ఈ విషయంలో ఆనాడు అనుమానాలు వ్యక్తం చేయలేదు. తాజాగా ఇప్పుడు మారోమారు ఇవిఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇవిఎంలతోనే గతంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ నిస్సిగ్గుగా మాట్లాడడం దారుణం కాక మరోటి కాదు. ఇకపోతే కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేస్తున్నప్పుడల్లా ఓటమి చెందుతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియాకూటమితో పోవడంతోనే ఈ మాత్రం సీట్లు సాధించగలిగింది.హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి శరాఘాతంగా మారడంతో నెపాన్ని ఇవిఎంలపైకి నెట్టేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఓ 30 పార్టీలతో జతకట్టి 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ ఇండియా పేరుతో కూటమిని కట్టి భారతీయ జనతా పార్టీని కొంత మేర నిలువరించగలిగింది. అంతే తప్ప బీజేపీ సారథ్యంలోని 'నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఎ విజయాన్ని మాత్రం అడ్డుకోలేకపోయింది. గత పదేళ్లలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను చూస్తే బీజేపీతో ముఖాముఖి తలపడ్డ అనేక సందర్భాల్లో ఓటమి పాలవుతూ వస్తోందని అర్థమవుతోంది.తాజాగా జరిగిన రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఒంటరిగా బీజేపీని ఢీకొట్టలేక హర్యానాలో చతికిల పడగా.. జమ్ము`కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ తో జతకట్టి గెలుపును సొంతం చేసుకుంది. ఇంకా లోతుగా వెళ్తే.. ఇక్కడ బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడ్డ చోట్ల కమలదళానిదే పైచేయి. కాంగ్రెస్ పోటీ చేసిన 39 సీట్లలో కేవలం 6 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగింది. కాంగ్రెస్ గెలిచిన సీట్లలో ఒక్కటి కూడా హిందూ జనాభా ఎక్కువగా ఉన్న సీటు లేదు. గెలిచిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా హిందువు లేరు. దీన్ని బట్టి ఆ కొన్ని సీట్లు కూడా నేషనల్ కాన్ఫరెన్స్ పుణ్యమే అని స్పష్టమవుతోంది. హర్యానాలో జాట్`దళిత`మైనారిటీ కాంబినేషన్‌తో ఒంటరిగా గెలుపొందాలని చేసిన ప్రయత్నం చాలావరకు కలిసొచ్చినా.. జాటేతర వర్గాలు బీజేపీ వైపు ఏకీకృతం కావడంతో అనుకున్నది సాధించలేకపోయింది. కనీసం ఆమ్ ఆద్మీ పార్టీ, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బహుజన్ సమాజ్ పార్టీలలో ఏ ఒక్క పార్టీతో పొత్తు పెట్టుకున్నా పరిస్థితి మరోలా ఉండేదని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ సాధించిన ఓట్ల శాతంలో వ్యత్యాసం 1 శాతం కంటే తక్కువే. బీజేపీ 39.94 శాతం ఓట్లతో 48 సీట్లు గెలుపొందగా, కాంగ్రెస్ 39.09శాతం ఓట్లు సాధించినప్పటికీ 37 సీట్లకే పరిమితం కావాల్సి వచ్చింది. అనేక నియోజకవర్గాల్లో గెలుపోటముల మధ్య తేడా వందల్లోనే ఉంది. ఈ పరిస్థితుల్లో ఏ ఇతర పార్టీతో జతకట్టినా కాంగ్రెస్ అధికారం సాధించగలిగేదని స్పష్టమవుతోంది. జాతీయస్థాయిలో బీజేపీని ఓడిరచడమే ఏకైక లక్ష్యంగా 30 పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన కాంగ్రెస్, అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కొన్నిచోట్ల మాత్రం తాను మాత్రమే గెలవాలి.. మరొకరికి భాగం ఉండరాదు అన్నట్టుగా వ్యవహరించింది. తనకు తగిన బలం లేదు అనుకున్న రాష్ట్రాల్లో మాత్రమే స్థానికంగా బలంగా ఉన్న ప్రాంతీయపార్టీలతో జట్టుకట్టి పోటీ చేస్తోంది. 2022లో మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో బీజేపీతో కాంగ్రెస్ నేరుగా తలపడి ఓటమిపాలైంది. ఉత్తరాదిన హిమాచల్ లో మాత్రమే గెలుపొందగలిగింది. తెలంగాణలో విజయం సాధించినప్పటికీ.. అక్కడ పోటీపడిరది కేవలం బీజేపీతో మాత్రమే కాదు. అప్పటి వరకు తొమ్మిదేళ్లుగా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితితో తలపడి ముక్కోణపు పోటీలో 39 శాతం ఓట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగింది. ఈ లెక్కన చూస్తే బీజేపీతో నేరుగా తలపడడంలో కాంగ్రెస్ తడబడుతోందని స్పష్టమవుతోంది. ఓ ఇద్దరు ముగ్గురిని వెంటేసుకుని వెళ్తేనో.. లేకపోతే ముక్కోణపు పోటీ లేదా బహుముఖ పోటీ ఉన్నప్పుడో కాంగ్రెస్ విజయాలు సాధించగల్గుతోంది. ఈ విజయాలను విశ్లేషించుకుని కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగాలి. ఇవిఎంలపై నెపాన్ని నెట్టేసి, అది మోడీ కుట్ర అంటూ సాగితే ప్రజలు స్వాగతించరని గుర్తించాలి. హర్యానాలో ఓటమి గుణపాఠం కావాలి. మరింత పట్టుదలగా పనిచేయాలి. అధికారం ఉన్న రాష్ట్రాల్లో ఆదర్శ పాలన అందించాలి. ఢల్లీప్రదక్షిణలకు ఫుల్ స్టాప్ పెట్టాలి. చీటికిమాటికీ మంత్రులు, ముఖ్యమంత్రులను ఢల్లీకి పిలిపించుకునే సంస్కృతి పోవాలి. కాంగ్రెస్ తన లోపాలను సరిదిద్దుకుని ముందుకు సాగితేనే ప్రజలు ఆదరిస్తారు.

## కాంగ్రెస్‌కు కలసి రాని

# ఒంటరి పోరు



### కూటమి పోటీతోనే మంచి ఫలితాలు
### విధానాలు మార్చుకుంటేనే కాంగ్రెస్‌కు భవిష్యత్

**న్యూఢిల్లీ :**

హిందీ హార్ట్‌ల్యాండ్‌గా పేరుగాంచిన ఉత్తరాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ నేటికీ పట్టు సాధించలేకపోతోంది. గత పదేళ్లలో చత్తీస్‌గఢ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అధికారం అందినా ఐదేళ్ల తర్వాత రెండోసారి గెలుపొందలేకపోయింది. ఇందుకు కారణాలను ఆ పార్టీ విశ్లేషించుకోవడం లేదు. కేవలం ఇవిఎంలపైనో లేదా మోడీపై నలో విమర్శలు చేస్తూ తప్పించుకోవడం కుదరదు. ఓటమికి కారణాలను కనుగొనాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి. అదేపనిగా మోడీని తిడుతూ కూర్చుంటే గెలవలేమని గుర్తించాలి. రాజకీయాల తీరు తెన్నులు మారేలా నడుచుకోవాలి. అప్పుడే కాంగ్రెస్‌ను ప్రజలు నమ్ముతారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పట్టు సాధిస్తే తప్ప జాతీయ రాజకీయాల్లో విజయాలు సాధించలేమని ఆ పార్టీ వ్యూహకర్తలకు తెలుసు. ఇదే సమయంలో భారతీయ జనతా పార్టీ మాత్రం నానాటికీ బలపడుతూ హిందీ రాష్ట్రాల్లో గట్టి పట్టు సాధిస్తూ ముందుకు కదులుతోంది. గత మూడున్నర దశాబ్దాల్లో బీజేపీ 2 పర్యాయాలు సొంతంగానే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ మార్కు దాటింది. ఈసారి కాస్త 30కి పైగా పార్టీలతో ఏర్పడ్డ ఇండి`కూటమిని ఎదుర్కోవడంలో కాస్త తడబడాల్సి వచ్చింది. త ఏడాది 34 పార్టీలతో ఏర్పాటైన ఇండి`కూటమి అనేక రాష్ట్రాల్లో కలిసి పోటీ చేసినప్పటికీ.. 15 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కాంగ్రెస్ ఒంటరిగానే బీజేపీని ఢీకొట్టింది. వాటిలో దక్షిణాదిన కర్ణాటకలో మాత్రమే నేరుగా బీజేపీతో తలపడగా, మిగతా రాష్ట్రాల్లో స్థానిక ప్రాంతీయ పార్టీలు, కూటములతో తలపడిరది. కర్ణాటకలో బీజేపీ మీద, తెలంగాణలో బీఆర్ఎస్ మీద మెరుగైన ఫలితాలు సాధించింది. కేరళలో కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి 20కి 18 చోట్ల గెలుపొందింది. తమిళనాడులో మిత్రపక్షం ద్రవిడ మున్నేట్ర కళగంతో కలిసి గణనీయమైన సంఖ్యలో సీట్లు సాధించింది. ఆంధ్రప్రదేశ్‌లో కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయింది. ఇక, ఉత్తరాది రాష్ట్రాల్లో ... బిహార్, జార్ఖండ్, ఉత్తర్‌ప్రదేశ్, జమ్ము`కాశ్మీర్‌లో స్థానికంగా బలంగా ఉన్న మిత్రపక్ష ప్రాంతీయ పార్టీలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చింది. బెంగాల్‌లో కమ్యూనిస్టులతో కలిసి పోటీ చేసినా ఆ రాష్ట్రంలో ప్రధాన పోరు తృణమూల్ కాంగ్రెస్ , బీజేపీ మధ్యనే సాగింది.

**ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో జట్టుకట్టినా,** ఆ స్నేహం పంజాబ్‌లో అమలు కాలేదు. అయితే కొన్ని చోట్ల ఈ కూటములు, పొత్తులు ఫలించి కాంగ్రెస్ సీట్ల సంఖ్య పెరగడానికి దోహదపడ్డాయి. మహారాష్ట్రలో శివసేన (ఉద్ధవ్ బాల్ ఠాక్రే వర్గం), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (శరద్ పవార్ వర్గం)తో కలిసి కొన్ని సీట్లు, యూపీలో సమాజ్‌వాదీ పార్టీ తో కలిసి కొన్ని కాంగ్రెస్ ఖాతాలో అదనంగా చేరాయి. హర్యానా ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఒక పరాన్నజీవిగా మారిందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 99 సీట్లలో సగం వరకు మిత్రపక్షాల బలంతోనే వచ్చాయని సూత్రీకరించారు. అయితే మిత్రపక్షాలు కాంగ్రెస్‌పై ఆధారపడిన రాష్ట్రాల్లో వారి ఎన్నికల నౌకలు మునిగిపోయాయాని తెలిపారు. కాంగ్రెస్ ఎంత పరాన్నజీవి అంటే అది తన సొంత మిత్రులను మింగేస్తుందని మోదీ విరుచుకుపడ్డారు. తన గెలుపు కోసమే పొత్తు.. తాను ఒంటరిగా గెలిచేలా ఉంటే ఎవరూ వద్దు అన్నది కాంగ్రెస్ విధానంగా కనిపిస్తోంది. అదే ఇప్పుడు ఆ పార్టీని వరుస ఓటములతో ముంచేస్తోంది. ఈ తరహా రాజకీయాలు కాకుండా కలిసి పోరాడే విధంగా పార్టీని బలోపేతం చేసుకోవాలి. కులరాజకీయాలు, కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టాలి. సమిష్టి రాజకీయాలకు పెద్దపీట వేయాలి. ఆ దిశగా కాంగ్రెస్ అడుగులు వేయగలిగితేనే

మా తొలి ప్రాధాన్యం

## కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

### అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం
### కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన

**శ్రీనగర్ :**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ`కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన



పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

### హర్యానా ఫలితాలను

## విశ్లేషిస్తున్నాం

### జమ్మూకశ్మీర్ ప్రజలకు కృతజ్ఞతలు
### ఎక్స్‌లో పోస్ట్ చేసిన కాంగ్రెస్ నేత రాహుల్

**న్యూఢిల్లీ, నినాదం :**

ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ హరియాణా లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఫలితాలపై ఆ పార్టీ అనుమానాలు వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ హరియాణాలో పరాజయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయం. ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయం. ఇక హరియాణాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేపట్టాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం. హరియాణాలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థికన్యాయం, నిజం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల గళాన్ని మేం వినిపిస్తూనే ఉంటాం అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. హరియాణాలో వరుసగా మూడోసారి భాజపా విజయం సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో 90 సీట్లకు గానూ 48 చోట్ల జయకేతనం ఎగురవేసింది.



ఉదయం కౌంటింగ్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించింది. గంట తర్వాత క్రమంగా ఫలితాలు తారుమారవడం ప్రారంభించి చివరకు భాజపా విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్ల వద్దే ఆగిపోయింది. కొన్నిచోట్ల మెజారిటీలు అత్యల్పంగా నమోదవడంతో రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా స్వల్పంగానే ఉంది. దీంతో ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. ఈసీ పనితీరుతో పాటు ఈవీఎంల పైనా ఆరోపణలు చేశారు. మరోవైపు జమ్మూకశ్మీర్ లో ఇండియా కూటమి ఘన విజయం సాధించింది. ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. కూటమిలోని ఎన్‌సీ 42, కాంగ్రెస్ 6, సీపీఎం 1 సీటును గెలుచుకున్నాయి. భాజపా 29 సీట్లతో రెండో అతి పెద్ద పార్టీగా అవతరించింది.

## బాసర సరస్వతీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు
### అమ్మవారి జన్మనక్షత్రం కావడంతో పోటెత్తిన భక్తులు

**నిర్మల్ :**
బాసర సరస్వతీ దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మూల నక్షత్ర పర్వదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు భారీగా తరలి వస్తున్నారు. తెల్లవారు జాము రెండు గంటల నుంచే దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అక్షరాభ్యాస కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.
మండపాలు కిట కిట లాడుతున్నాయి. అమ్మవారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దక్షిణ భారతదేశంలోని ఏకైక చదువుల తల్లి కొలువైన బాసర క్షేత్రంలో మూల నక్షత్రం పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారు. తమ పిల్లలకు అక్షరాభ్యాసాలు చరేయిస్తున్నారు. దీనికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మంగళవారం అర్ధరాత్రి మూల నక్షత్రం వస్తుందని, రెండు గంటల నుంచి ఆలయంలో అక్షరాభ్యాస పూజలను ప్రారంభించారు. తెల్లవారు జాము ఐదు గంటల నుంచి అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు తీరారు. కాగా దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ అమ్మవారి ఆలయం ఒకటి. అమ్మవారి సన్నిధిలో సాధారణంగా అక్షరాభ్యాసం టికెట్ 150 రూపాయలు,
రూ.1000లుగా నిర్ణయించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అక్షరాభ్యాస పూజలకు, సర్వదర్శనానికి వేరు వేరుగా క్యూ లైన్లు ఏర్పాటు చేశారు. అలాగే ఆన్‌లైన్ టికెట్ల ప్రత్యేక అక్షరాభ్యాస క్యూలైన్లు, రూ.100, ప్రత్యేక దర్శనానికి క్యూ లైన్ ఆలయ అతిథి గృహాల వద్ద నుండి ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా మూల నక్షత్ర పర్వదిన వేడుకలు సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో విజయరామారావు తెలిపారు.



## కూతురు ఆద్యతో అమ్మవారిని దర్శించుకున్న పవన్
### అమ్మవారి సేవలో మంత్రి అనిత తదితరులు



**విజయవాడ :**
నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో ఇంద్రకీలాద్రికి భక్తులు పోటెత్తారు. దీంతో అధికారులు అన్ని టిక్కెట్లు రద్దు చేసి, అన్ని క్యూలైన్లలో ఉచితంగా భక్తులకు దర్శనం కల్పిస్తున్నారు. మూలా నక్షత్రం కావడంతో దుర్గమ్మ సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ క్రమంలో దుర్గమ్మను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దర్శించుకున్నారు. కుమార్తె ఆద్యతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న పవన్‌కు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్ర పటం అందజేశారు. పవన్‌తోపాటు హోంమంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, మంత్రి నిమ్మల రామానాయుడు దుర్గమ్మను దర్శించుకున్నారు.

## 272 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు

- జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 9( నినాదం న్యూస్ )**
డిఎస్సి -2024 నియామకల్లో భాగంగా మెదక్ జిల్లా నుండి 272 అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కృష్ణ తెలిపారు. బుధవారం మెదక్ స్థానిక బాలుర జూనియర్ కళాశాల ప్రాంగణంలో డీఎస్సీలో ఎంపికైన 272 అభ్యర్థులను టిఎస్ఆర్టిసి బస్సుల ద్వారా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకి తరలించే ప్రక్రియలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జెండాతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రివ అందరికీ ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేయనున్నారని, ఇందులో భాగంగా మెదక్ జిల్లా నుంచి అన్ని విభాగాల్లో ఎంపికైన 272 మంది అభ్యర్థులు 6 బస్సులలో మెదక్ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుండి బయలుదేరి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ఎస్‌హెచ్‌ఓగా సైదయ్య



**జవహర్ నగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్)**
జవహర్ నగర్ ఎస్‌హెచ్‌ఓగా సైదయ్య నియమితులయ్యారు. ఈ మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సైదయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ సైదయ్య మాట్లాడుతూ ప్రజా రక్షణే ధ్యేయంగా పనిచేస్తానని, శాంతిభద్రతలలో రాజీపడేదిలేదని అన్నారు. జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ సీఐ సైదయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్ కలిశారు.

## 2028 వరకు ఉచిత బియ్యం పట్ల హర్షం

- బిజెపి పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్) అక్టోబర్ 9:**



మరో నాలుగు ఏళ్లు పేదలకు ఉచిత బియ్యం పంపిణీ చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమనీ, ఈ నిర్ణయం పట్ల నారాయణపేట పట్టణ బిజెపి అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కరోనా కాలం నుంచి పేదలకు గరిబ్ కళ్యాణ్ యోజన కింద ఉచితంగా ప్రతి ఒక్కరికీ 6 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తూ పేదల పెన్నిధిగా వెలుగొందు తున్నారని కొనియాడారు. మళ్ళీ మరో నాలుగు ఏళ్లు 2028 వరకు ఉచితంగా బియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమనీ అన్నారు. ఇలాంటి ప్రధానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు.

## రాజ శ్యామల యాగంలో కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్ )**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ డి. పోచంపల్లిలో ఆర్‌కె ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ శ్యామల యాగానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, ఈ దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రాజ శ్యామల యాగాన్ని నిర్వహించడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె ఎంటర్ప్రైజెస్ ఎండి రాంబాబు, బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.వి.రెడ్డిస్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ఆస్పత్రి ప్రారంభోత్సవం

- పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి పరిధిలో డాక్టర్ బి వి రెడ్డీస్ స్పెషాలిటీ డెంటల్ కేర్ ప్రారంభోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ జిల్లా మున్సిపల్ సెల్ కన్వీనర్ సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా బిల్డర్స్ సెల్ కన్వీనర్ ప్రసాద్, మురళీకృష్ణ, నిజాంపేట్ కార్యదర్శి బాబూ చౌదరి, జగదీష్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతికి నిదర్శనం బతుకమ్మ

### 2కే రన్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు భావితరాలకు చాటి చెప్పే విధంగా జిల్లాలో ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కె రన్ విజయవంతం నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో మెదక్ స్టేడియం చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు టూ కె రన్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరై టు కె రన్ కార్యక్రమాన్ని జెండాతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లాలో క్రీడాకారులు యువత పాల్గొని ఉత్సాహభరితమైన వాతావరణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు 11 రోజుల 2కె రన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు. జిల్లాలో అన్ని గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలలో పిల్లలకు వ్యాసరచన , క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణలో అతిపెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని దసరా పండుగను తెలంగాణ ఆడబిడ్డలు పెద్ద ఎత్తున జరుపుకుంటారని ఆ సంస్కృతిని మనం ఇంకా కొనసాగించే విధంగా ప్రచారం కల్పించే విధంగా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు బాలికలకు ఎంతో ప్రాముఖ్యతనిస్తూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. నేడు కలెక్టరేట్లో కూడా పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల నిర్వహణ అధికారి, వై దామోదర్ రెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్రరాజు, ఇతర క్రీడాకారులు, క్రీడాకారిణులు, పోలీస్ యంత్రాంగం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్



**కొల్చారం అక్టోబర్ 9 (నినాదం న్యూస్ )**
ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలకు ఈ తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రజా పాలన ప్రభుత్వం గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు పోతుందని ఎప్పుడూ కూడా కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలుస్తుందని ఈ కళ్యాణ్ లక్ష్మి పథకం చెక్కుల పంపిణీ ఒక నిదర్శనమని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల మల్లేశం గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు విచ్చలవిడిగా అప్పులకుప్పేసి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన, హామీ ఇచ్చాము అట్టి అమలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఎన్ని కష్టాలు నష్టాలకైనా ఓర్చుకొని పేదలకు చెందాల్సిన పథకాలను అమలుపస్సు ముందుకు సాగుతోందన్నారు. కొల్చారం మండలంలో 42 మంది లబ్ధిదారులకు నేటి రోజున కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు చేరువయ్యే విధంగా సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్న గౌరవ ముఖ్యమంత్రి కి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి జిల్లా గ్రంధాల సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిన్ రెడ్డి మండలంలోని కిస్టాపూర్ చిన్నగంపూర్ సంగాయిపేట్ రంగంపేట్ అప్పజిపల్లి గ్రామస్తులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి,అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ (గజిని), సంగాయిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగాల సంజీవరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంగన్న గారి ఆగం గౌడ్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గుండా కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లూరి అనిల్ కుమార్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అక్రమ్, పోతాంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, సీనియర్ నాయకులు సంగమేశ్వర్ రెడ్డి వెంకట్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో ఎమ్మెల్యే కెపి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ మోడీ బిల్డర్స్‌లో నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి మహా హారతినిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అష్టైశ్వర్యాలు ప్రసాదించే మహాలక్ష్మి అమ్మవారి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ,పి వి భాస్కర్ రెడ్డి, ఏవి శేషా చారి,వి.రమణ,రామకృష్ణ హరి బాబు, పూర్ణచందర్ గుప్త, చింతయ్య యాదవ్, విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాస చారి, మహేష్, రాజేష్, అనిల్ కుమార్, సీతా రామరాజు, వెంకటేష్, పద్మ, అలీ భాయ్, కిషోర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 9:**



నారాయణపేట జిల్లా కేంద్రానికి చెందిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్ రెడ్డి బుధవారం కరీంనగర్‌లో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే నారాయణపేట మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ తప్పకుండా మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారని ఆనందం వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్, అలాగే మన ఎంపీ డీకే అరుణ సహకారం తో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబురాలు



**కొడంగల్ నినాదం**
కొడంగల్ మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని మహిళా సిబ్బంది తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మ ను పేర్చి,కార్యాలయం ఆవరణలో బొడ్డెమ్మ ఆటలతో ఉల్లాసంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఘటనలో నేరస్తునికి రెండేళ్ల జైలుశిక్ష

**కొడంగల్ నినాదం**
గత ఏడేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనలో కోర్టులో విచారణ జరుగుతున్న నేరస్తునికి రెండేళ్ల జైలు శిక్ష విధించినట్లు కొడంగల్ సముదాయ కోర్టు న్యాయమూర్తి శ్రీరాం మంగళవారం తీర్పు వెల్లడించినట్లు కొడంగల్ ఎస్సై జివి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని పర్సాపూర్ గ్రామం నుంచి తాండూరులో తమ బంధువులను చూడడానికి వెళ్తున్న వాహనం నంబర్ఎపి28,ఎసి 8388,గల వాహనం లో ప్రయాణిస్తున్న సందర్భంలో డ్రైవర్ సంతోష్ అజాగ్రత్త కారణంగా పట్టణ సమీపంలో గల రామాలయం దగ్గర ఆగి ఉన్న చొప్ప బండిని ఢీకొనడంతో వాహనంలో ఉన్న మోహన్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునిభార్య సందుల సరోజ డ్రైవర్ సంతోష్ పై కేసు చేయగా ఏడేళ్లుగా విచారణ కొనసాగుతుండగా మంగళవారం వెలువడిన తీర్పులో నేరస్తునికి రెండేళ్ల జైలు శిక్ష విధించడమైనదని,వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినట్లైతే ఎంతటివారైనా శిక్ష తప్పదని ఎస్సై జివి సత్యనారాయణ అన్నారు.

## వైద్య సేవే లక్ష్యంగా హాస్పిటల్స్ పని చేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచు పల్లిలోని కృష్ణజా హిల్స్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎం.వీ.రెడ్డి డెంటల్ హాస్పిటల్'ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయా లనే లక్ష్యంగా హాస్పిటల్స్ పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, దుందిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో- ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, గాజులరామారం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్నం మహేందర్ రెడ్డికి శుభాకాంక్షలు వెల్లువ

**శుభాకాంక్షలు తెలియజేసిన భీమ్ భరత్**



**చేవెళ్ల అక్టోబర్ 09 (నినాదం న్యూస్):**
పట్నం మహేందర్ రెడ్డిని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ ఫామేన భీమ్ భరత్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారికి శాలువాతో సత్కరించి పూల బొకే అందజేశారు. చేవెళ్ల నియోజకవర్గంలోని వివిధ మండలాల సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు తమ్మలి మానయ్య, కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

**శుభాకాంక్షలు తెలియజేసిన డబల్ గారి శ్రీనివాస్ రెడ్డి**



శాసనమండలి విప్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మాజీమంత్రి ప్రస్తుత రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిని చేవెళ్ల మండలం పామేన గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దవాల్ గారి శ్రీనివాస్ రెడ్డి శాసనమండలిలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**శుభాకాంక్షలు తెలిపిన కొలను శ్రీనివాస్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాసరెడ్డి శాసన మండలి చీఫ్ విప్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ పట్నం మహేందర్ రెడ్డిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కులను రాజశేఖర్ రెడ్డిలు కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **07 అక్టోబర్, 2024న** లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
| --- | --- |
| **1) మల్తుంకర్ ఆనంద్ రాజ్ @అలియాస్ మల్తంకర్ ఆనంద్ రాజ్, తండ్రి: మల్తుంకర్ అర్జున్ రాజ్ @అలియాస్ మల్తంకర్ అర్జున్ రాజ్,** వయస్సు: 34 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం. 6, సత్యనారాయణ కాలనీ, నాగారం, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా-500083, బి/ఓఫ "రాజ్ మటన్ షాప్" యొక్క యజమాని, నెం. 10-522/2, సత్యనారాయణ కాలనీ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, 8978990393. **2) మల్తంకర్ పుష్ప లత, భర్త: మల్తంకర్ రాజ్,** వయస్సు: 59 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ప్లాట్ నెం. 6, సత్యనారాయణ కాలనీ, నాగారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా-500083, 9121709292. **3) మల్తుంకర్ కిషోర్ రాజ్, తండ్రి: అర్జున్ రాజ్,** వయస్సు: 36 సం॥లు, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, నివాసం: ప్లాట్ నెం. 6, సత్యనారాయణ కాలనీ, నాగారం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500083, ఓ/ఓ: "మౌరి టెక్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ సొల్యూషన్స్", "టెక్నికల్ ఆర్కిటెక్"గా పని చేస్తున్నారు, నెం. దమ్మాయిగూడ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, 9545245333. **4) బుయంకర్ ప్రేమ్ కుమార్, తండ్రి: బుయంకర్ తిరుపతి లాల్,** వయస్సు: 33 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ప్లాట్ నెం 14, రాంపల్లి క్రాస్ రోడ్, కీసర, నాగారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా-500083, 9032006066. .....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 31,73,736/- (రూపాయలు ముప్పై ఒక్క లక్షల డెబ్బై మూడు వేల ఏడు వందల ముప్పై ఆరు మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: **ATTAPTF2202020007 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: శ్రీమతి మల్తంకర్ పుష్పలత, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 03.02.2022, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1645/2022,** కీసర సబ్‌రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేయబడింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం గ్రా॥ మరియు మున్సిపాలిటీ, రోడ్ నెం. 10, సత్యనారాయణ కాలనీ వద్ద సర్వే నెం. 135లో 266.0 చ॥గ॥లు లేదా 222.37 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 1లోని ఇం.నెం. 10-522/2 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** పొరుగువారి భూమి, **పడమర వైపు:** 25' అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం వైపు:** 100' అడుగుల వెడల్పు రోడ్డు (నాగారం నుండి రాంపల్లి), **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 02.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: కీసర | సం/- అధీకృత అధికారి
తేది: 08.10.2024 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **07 అక్టోబర్, 2024న** లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
| --- | --- |
| **1) వర్ష గైదాంకర్, భర్త: గైదాంకర్ రాజు,** వయస్సు: 40 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 13-3-444/3/ఎ/3, ఇమామ్‌పుర, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, బి/ఓ: "రోహిత్ సేఫ్టీ ప్రోడక్ట్స్" యొక్క యాజమాని, ఇం. నెం. 13-3-444/3/ఎ/3, ఇమామ్‌పుర, జియాగూడ, హైదరాబాద్- 500006. **2) రాజు గైదాంకర్, తండ్రి: గైదాంకర్ శ్రీమంత్,** వయస్సు: 49 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 13-3-444/3/ఎ/3, ఇమామ్‌పుర, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500006, బి/ఓ: ఇం.నెం. 13-3-444/3/ఎ/3, ఇమామ్‌పుర, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్- 500006, **3) గైదాంకర్ ఇందు భాయి, భర్త: గైదాంకర్ శ్రీమంత్,** వయస్సు: 67 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 13-3-444/3/ఎ/3, ఇమామ్‌పుర, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, **4) గునుకుల సురేష్ యాదవ్, తండ్రి: గునుకుల జంగయ్య యాదవ్,** వయస్సు: 48 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 13-3-444/2/6, ఇమామ్‌పుర, జియాగూడ, ఆసిఫ్ నగర్, హైదరాబాద్-500006, బి/ఓ: "గౌతమ్ మోడల్ స్కూల్" యొక్క యజమాని, ఇమామ్‌పుర, జియాగూడ, హైదరాబాద్-500006, ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతల/హామీదారులు/చట్టబద్ధవారసులు. | రూ. 30,98,810/- (రూపాయలు ముప్పై లక్షల తొంభై ఎనిమిది వేల ఎనిమిది వందల పది మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: **ATTAPTF2110300004 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: శ్రీమతి గైదాంకర్ ఇందు భాయి. తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 02.11.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 5863/2021,** గోల్కొండ సబ్‌రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేయబడింది. హైదరాబాద్, జియాగూడ, ఇమామ్‌పుర వద్ద మొత్తం భూమి 408.6 చ॥గ॥లు లేదా 341.14 చ॥మీ॥లలోని మున్సిపల్ న్యూ నెం. 13-3-444/3/ఎ/2 (పిటిఐ నెం. 1071310269) (పాతది) 13-3-444/3 (భాగము) నందు 204.3 చ॥గ॥లకు సమానమైన 170.57 చ॥మీ॥లు (1/2వ అవిభాజ్యవాటా జాయింట్ రైట్స్‌తో కలుపుకొని 6'-0" వెడల్పు కామన్ ప్యాసేజ్)లోని పోర్షన్ గృహం యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఇం.నెం. 13-3-444/3(భాగము)లోని పోర్షన్, **పడమర వైపు:** ఇం.నెం. 13-3-444/3లోని పోర్షన్, **ఉత్తరం వైపు:** 20'0" వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** పొరుగువారి ఆస్తి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి
తేది: 08.10.2024 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## దుర్గమ్మను దర్శించుకున్న కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్ )**
దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా, 132 జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మ వారిని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ రామాంజనేయ యువజన సంఘం చైర్మన్ కేఎం ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రి వేడుకల సందర్భంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆయన స్వయంగా వడ్డన చేశారు. ఈకార్యక్రమంలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, కుత్బుల్లాపూర్ గ్రామ వాసులు పాల్గొన్నారు.

## కాన్షిరాంకు నివాళులు

**కొడంగల్ నినాదం :** మాన్యవర్ కాన్షిరాం వర్ధంతి సందర్భంగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కాన్షిరాం జీవితంలోని ముఖ్య ఘట్టాలైన అధికార కాంక్ష, కార్యదక్షత, పోరాట పటిమ,ఆశయ సాధన, ఆలోచన విధానాలు గుర్తుకు చేసుకున్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు యు.రమేష్ బాబు, డిబియస్ యు నాయకులు లింగం సాయిలు, రజక సంఘం నాయకులు అశోక్, రేగడి మైలారం శ్రీనివాస్,నాగారం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

## కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్, అక్టోబర్ 09 నినాదం న్యూస్):** 2024-25 సీజన్ పత్తి కొనుగోలు కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లతో సిద్ధం ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ,జిల్లా మార్కెటింగ్ అధికారి మహ్మద్ షాబొద్దీన్ లతో కలిసి కాటన్ కార్పొరేషన్, వ్యవసాయ, మార్కెటింగ్, అగ్నిమాపక, రవాణా, పోలీస్, విద్యుత్, ఆబ్కారీ - మద్య నిషేధ, తూనికలు-కొలతలు, రెవెన్యూ శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో 8 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాల్కు 7 వేల 521 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి లబ్ది పొందాలని తెలిపారు. అగ్నిమాపక, విద్యుత్, తూనికలు కొలతల శాఖల అధికారులు జిన్నింగ్ మిల్లులను సందర్శించి సౌకర్యాలు, ఏర్పాట్లపై నివేదిక అందించాలని ఆదేశించారు. జిన్నింగ్ మిల్లు యజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మిల్లులలో పత్తి నిలువ పేరుకుపోకుండా చూడాలని, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, పత్తి మిల్లులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. పత్తి విక్రయించేందుకు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక వసతులు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిన 7 రోజులలోగా ఆన్లైన్ ద్వారా సంబంధిత రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధార్ కార్డు,మొబైల్ నంబర్, బ్యాంక్ అనుసంధానం, పత్తి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో తేమ, తప్ప వంటి అంశాలలో పాటించవలసిన నియమాలు, కౌలు రైతుల ఒప్పంద పత్రాలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనకుండా టోకన్ వ్యవస్థ ఏర్పాటు చేసి వరుస సంఖ్యలు రైతులకు అందించాలని, ఆ ప్రకారముగా కేటాయించిన రైస్ మిల్లులకు సకాలంలో వచ్చేలా వివరించాలని తెలిపారు. నవంబర్ 2వవారం నుండి పత్తి మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన పూర్తి స్థాయి చర్యలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యాయత్నానికి
## పాల్పడిన యువకుడు



**ఆళ్లపల్లి అక్టోబర్ 9 నినాదం న్యూస్):** పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... పెద్దవెంకటాపురం గ్రామ పరిధిలో గల గొత్తికోయ గ్రామానికి చెందిన మడకం కోస క్షణికావేశంలో పురుగుల మందు తాగడంతో స్థానికులు గమనించి వెంటనే 108 కు సమాచారం అందించగా వెహికల్ అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వెహికల్ లో కొత్తగూడెం హాస్పిటల్ కి తరలించారు.

ఎరుకల ప్రజా సమితి
## నూతన కమిటీ ఎన్నిక

- తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి




**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్ ):** కరీంనగర్ ప్రెస్ భవన్ లో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి విచ్చేసి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది తెలంగాణ ఎరుకల ప్రజా సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుర్ర సమ్మయ్య కోతిరాం పూర్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు లోకిని పోచయ్య కోతిరాం పూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగడ్డ రాజు సైదాపూర్ జిల్లా ఉపాధ్యక్షులు జంతు సమ్మయ్య పచ్చునూర్ కెమసారం కుమార్ చెంజర్ల కంది శ్రీనివాస్ కట్టరాంపూర్ బిజిలి కనుకయ్య కట్టరాంపూర్ జిల్లా సహాయ కార్యదర్శిలు లోకినీ రాజశేఖర్ కోతిరాంపూర్ కెమసారం స్వామి కిషన్ నగర్ బండి రమేష్ సైదాపూర్ మొగిలి తిరుపతి కోర్టు బిజిలి రమేష్ తిమ్మాపూర్, జిల్లా ప్రచార కార్యదర్శి బండి రమేష్ హుస్నాబాద్ ఏకగ్రీవ ఎన్నిక చేసి వారిని నియామక పత్రం అందజేసిన తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ, ఎరుకల జాతి చైతన్యం కోసం ఎరుకల ప్రజా సమితి బలోపేతం కోసం ఎరుకల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు. ఎన్నికైన వారికి తెలంగాణ జాతి పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు అభినందనలు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి నాయకులు కుర్ర సమ్మయ్య, లొకిని పోచయ్య, ఉండాడి పోచమల్లు, కల్లి శ్రీను, మొగిలి కనక చారీ కల్లి వెంకటేష్ మొగిలి తిరుపతి, మొగిలి శేఖర్, ఉండాడి సాగర్, ఉండాడి వెంకటేష్, ఉంద్రాల ఎల్లయ్య, జిల్లా నాయకులు లొకిని రాజశేఖర్, బిజిలి శ్రీను, బిజిలి రమేష్,కుర్ర కిరణ్,జిల్లా నాయకులు ఎరుకల ప్రజలు పాల్గొన్నారు.

# కలకలం రేపిన మావోయిస్టు పార్టీ ఫ్లెక్సీలు

- అప్రమత్తమైన భద్రత బలగాలు
- భయంతో వణుకుతున్న ప్రజలు



**మణుగూరు అక్టోబర్ 9( నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మావోయిస్టుల ఫ్లెక్సీలు బ్యానర్స్‌తో కలకలం రేపుతుంది.సోమవారం అర్ధరాత్రి బూర్గంపాడు మండలం సందిల్లపురం గ్రామంలో మణుగూరు, పాల్వంచ డివిజన్ పేరుతో మావోయిస్టులు ఫ్లెక్సీలు వెలిశాయి. సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 21 వరకు మావోయిస్టు పార్టీ ఆవిర్భావ 20వ వార్షికోత్సవం జరుపుకోవాలని ఫ్లెక్సీలో సూచించారు. ఫ్లెక్సీల్ ద్వారా 20వ వార్షికోత్సవ విప్లవోత్సవంతో దృఢ సంకల్పంతో జరుపుకొండిని ఫ్లెక్సీలో పొందుపరచారు. ప్రజా పునాదిని బలోపేతం చేస్తూ ప్రజా యుద్ధాన్ని పురోగమిద్దాం. మావోయిస్టు పార్టీని నిర్మూలించే లక్ష్యంతో నడుస్తున్న కగారు ఆపరేషన్ ను ఓడించండి. పార్టీ శ్రేణులకు విప్లవ ప్రజా నిర్మాణాలకు విప్లవ ప్రజానీకానికి విప్లవ వందనాలతో మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ సిపిఐ మావోయిస్టు పార్టీ బ్యానర్లు వెలిశాయి. ఈబ్యానర్స్‌తో స్థానిక ప్రజలు భయంతో వనికి పోతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని కంటిమీద కునుకు లేకుండా ప్రజల అవస్థలు పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు రాత్రివేళల్లో తిరగకూడదని పోలీసులు హుకుం జారీ చేశారు. గతవారం చత్తీస్గడ్ రాష్ట్రంలో బీజాపూర్ నారా యణపూర్ జిల్లాల మధ్య దట్టమైన అడవి ప్రాంతం అబూజ్మాడ్ దండ కారణంలో జరిగిన భారీ ఎన్కౌంటర్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ప్రతీకార చర్యతో రగిలిపోతున్న మావోయిస్టు పార్టీ మైదాన ప్రాంతమైన బూర్గంపాడు మండలం సందెల్లపురి గ్రామంలో వెలసిన ఫ్లెక్సీలు కలకలం రేపుతున్నాయి. ఎప్పుడు అటవీ ప్రాంతంలో మావోయిస్టులు కార్యకలాపాలు నిర్వహించడం సర్వసాధారణంగా ఉండేదని. ఇప్పుడు ఏకంగా పోలీసులకే సవాల్ విసురుతూ మైదాన ప్రాంతాల్లో సంచరిస్తూ ఫ్లెక్సీలు కట్టడం తీవ్ర చర్చి నీ అంశంగా మారింది. ఈ సంఘటనతో అప్రమత్తమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకొని విచారణ చేపట్టి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి అణువణువు గాలిస్తూ నిందితుల కోసం తనిఖీలు నిర్వహిస్తున్నారు. చెంతనే కిన్నెరసాని అభయ్ అరణ్యం ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. మరోపక్క భద్రాచలం డివిజన్ చెంతనే ఉండటం ఇది మావోయిస్టుల పనా లేక వారి సానుభూతిపరులు పనా అనే విషయం పై పోలీసులు విస్తృతంగా విచారణ చేపట్టారు. మావోయిస్టులు ప్రతీకార చర్యలను సవాల్గా తీసుకున్న పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టారు. బూర్గంపాడు భద్రాచలం పాల్వంచ ఏరియాలో హై ఎలర్ట్ ప్రకటించారు. చతిస్గడ్ రాష్ట్రంలో నిర్బంధం పెరగడంతో మావోయిస్టు లు తెలంగాణ ప్రాంతానికి వచ్చి ఉండొచ్చని పోలీసులు అనుమానంతో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.

## అంబత్రాయ క్షేత్రంలో 74 రకాల దివ్య హారతులతో అమ్మవారికి హారతి





**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 9:** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూరు మండలం లోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబత్రాయ క్షేత్రంలో బుధవారం ఏడవ రోజు కళా రాత్రి అలంకరణతో అమ్మవారు దివ్యదర్శనం ఇచ్చారు. అమ్మవారికి 74 రకాల దివ్య హారతులతో హారతి ఇవ్వడం జరిగింది. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భవానీ మాతలతో కుంకుమార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ క్షేత్రంలో ప్రతిరోజు పెద్దఎత్తున పూజాలు, భవానీమాతలకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం నిమ్మరసం, రాత్రికి అన్నప్రసాదం ఉంటుందని తెలిపారు. ప్రతిరోజు రాత్రి ధాన్యం నృత్యాలతో భక్తులు ఆలరిస్తారని కొనియాడారు. అనంతరం అంబత్రా య పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామీజీ మాట్లాడుతూ లోక కళ్యాణం, లోకక్షేమం, జనులహితం, సర్వభూత దయాహితం కోసం హారతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే ప్రపంచంలో ఎక్కడలేని విధంగా తిరుమల, శ్రీశైలం, విజయవాడ పుణ్యక్షేత్రాలలో కంటే భిన్నమైన 74 హారతులతో హారతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు అంబత్రాయ క్షేత్రానికి భక్తులు పెద్దఎత్తున చేరుకొని అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు.

## ఇంటర్న్‌షిప్‌లో వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు

- మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.నాగరాజు



**గరిడేపల్లి, అక్టోబర్ 9(నినాదం న్యూస్):** ఇంటర్న్‌షిప్‌లో వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలుంటాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి.నాగరాజు తెలిపారు.సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులకు దసరా సెలవుల సందర్భంగా హుజూర్ నగర్ లోని కైట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ లో పది రోజులు(ఎనభై గంటల) ఉచిత ట్రైనింగ్ వొకేషనల్ ట్రైనర్ సురభి నరేష్ మరియు మేనేజర్ పి.గోపి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీడియా మరియు ఎంటర్టైన్మెంట్ ఒకేషనల్ విద్య వల్ల విద్యార్థులకు ప్రయోగపూర్వ పరిజ్ఞానం ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు జీవితంలో సొంతంగా నిలబ డేందుకు విద్యార్థులకు ఎంతగానో మేలు జరుగుతుంది.ఆదర్శ పాఠశాల, కళాశాల లో సాధారణ విధ్యతో పాటు,వృత్తి విద్యా శిక్షణల ద్వారా తెలంగాణ వొకేషనల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ కూడా ఇస్తున్నారని తద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలను పొందుతారని ప్రిన్సిపాల్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనర్ సురభి నరేష్, మేనేజర్ పి.గోపి విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా షి టీమ్ పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (నినాదం న్యూస్) అక్టోబర్ 9:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఉత్తర్వుల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను లైంగికంగా, మానసికంగా వేధించిన అలాంటి వారి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని షి టీమ్ పోలీసులు తెలిపారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సత్యసాయి కాలనీలో మంగళవారం రాత్రి మహిళలకు విద్యార్థులకు మహిళా చట్టాల పైన, సీసీ కెమెరాలు, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య మాట్లాడుతూ... నారాయణపేట జిల్లాలో మహిళలకు అండగా షి టీమ్ పోలీసులు పనిచేస్తున్నారని ఎవరైనా లైంగికంగా వేధించిన, మానసికంగా బాధపెట్టిన, సోషల్ మీడియా ద్వారా ఫోన్లో అనుచిత పోస్టులు చేసిన, మీ పిల్లలు స్కూల్ కి వెళ్లి వచ్చే సమయంలో వేధించిన అలాంటి వారి వివరాలు షిటీమ్ No 8712670398కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచి అ వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలనీలలో ఎవరైనా కొత్తగ అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కాలనీలో దొంగతనాలు జరగకుం డా భద్రత కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అసాంఘిక కార్య క్రమాలు నిర్వహించడానికి భయపడతారని, దొంగతనాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రస్తుతకాలంలో ఆధునిక సాంకేతిక వ్యవస్థ పెరిగినందున దాంతోపాటు సైబర్‌నేరాలు కూడా పెరిగాయని సైబర్ నేరగాళ్లు మోసపూరితంగా లాటరీ తలిగిందని,మీకు ఏలాంటి ఇంట్రెస్ట్ లేకుండా లోన్స్ వస్తుందని, తమకు సంబంధించిన వారి డీపీఫోటో పెట్టుకుని డబ్బులు ఇవ్వాలని అడిగిన అలాంటి వాటిని నమ్మరా దని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే 1930టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పినపాక మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక
# పోరాట సమితి జెఏసి నూతన కమిటీ ఎన్నిక

- రాష్ట్ర మాలమహానాడు జనరల్ సెక్రటరీ జెఏసి కన్వీనర్ ఎస్. మధుసూదన్ రావు
- రాష్ట్ర మాలమహానాడు సెక్రటరీ జెఏసి కో కన్వీనర్ కూరపాటి రవీందర్



**పినపాక, అక్టోబర్ 9 నినాదం న్యూస్ :** పినపాక మండల స్థాయిలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఎన్నిక బుధవారం నాడు మాలమహానాడు కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జెఏసి కమిటీలో భాగంగా పినపాక మండల జెఏసి కన్వీనర్గా కోడిరెక్కల రమేష్‌ని, కో కన్వీనర్లగా మేరుగు లక్ష్మణ్, ఎడ్ల వేణుని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. జిఏసి కమిటీ సభ్యత్వ లీడర్లగా రాజమళ్ళ శ్రీకాంత్, గుండ్ల రాము, నల్ల సాంబ శివరావుని ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు ప్రధాన కార్యదర్శి గుదిగొండ రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవి కుమార్, పినపాక మండల మాలమహానాడు ఉపాధ్యక్షులు సల్ల మోహన్, యూత్ అధ్యక్షులు తెలి మున్నా మొదలగు వారు పాల్గొన్నారు.

## సీఎం సభకు తరలిన ఎంపికైన ఉపాధ్యాయ ఉద్యోగార్థులు




**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ జిల్లా నుండి వివిధ కేటగిరీలలో ఉపాధ్యాయులుగా ఎంపికైన 169మంది డిఎస్సి 2024 ఉపాధ్యాయ ఉద్యోగార్థులు బుధవారం హైదరాబాద్ ఎల్‌బిస్టేడియంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి డీఎస్సీ 2024లో ఎంపికైన అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడే సమావేశానికి హాజరై నియామక పత్రాలను స్వీకరించడానికి తరలి వెళ్లారు.అల్పాహారం అనంతరం ఉదయం 8 గంటలకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద హనుమకొండ జిల్లా అడిషనల్ జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి జండా ఊపి బస్ ప్రయాణాన్ని ప్రారంభించారు. విలేకరులతో జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కొరతను నివారించడాని కై తక్కువ సమయంలో డీఎస్సీ నిర్వహించి వెంటనే నియామక పత్రాలు అందజేస్తున్న ముఖ్యమంత్రికి విద్యాశాఖ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సమావేశానికి హాజరైన 169 మంది అభ్యర్థులకు సమావేశ ప్రాంగణంలో జిల్లా అధికారులు నియామక పత్రాలను అందజే యడం జరిగినది.ముఖ్యమంత్రి సమావేశానికి హాజరై ఎంపికైన అభ్యర్థులను తీసుకొని పోవుటకు లైజన్ ఆఫీసర్లుగా భీమదేవరపల్లి మండలం ఎంఈఓ ఏ వెంకటేశ్వరరావు, ఎలుకతుర్తి మండలం ఎంఈఓ సత్యనారాయణ రావు, మడికొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి సంధ్యా రాణి, పరకాల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ హెచ్ మధు, వైద్య, ఆరోగ్యశాఖ నుండి ఒక ఏఎన్ఎం, ఒక పోలీసు సిబ్బంది, బస్సుతోపాటు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి, కార్యాలయ సిబ్బంది, డీసీబీ సెక్రెటరీ డాక్టర్ బి రామ్ ధన్, జిసిడిఓఎస్ సునీత, జిల్లా సైన్స్ అధికారి ఎస్ శ్రీనివాస స్వామి,వివిధ మండలాల ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ కోపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో
## విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



**చౌటుప్పల్, అక్టోబరు 9 (నినాదంన్యూస్):** సిటిజన్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ చౌటుప్పల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 95% మార్కులు సాధించిన షేర్ హోల్డర్స్ విద్యార్థులకు బుధవారం ప్రతిభా పురస్కారాలు అందించారు.ఈ సందర్భంగా సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ కెవి సుబ్బయ్య మాట్లాడుతూ సిటిజన్ సొసైటీ ఆరు రాష్ట్రాలలో 42 శాఖల ద్వారా 4150 కోట్లకు పైగా వ్యాపారం చేస్తుందన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు 18శాతం డివిడెంట్లు చెల్లించినట్లు చెప్పారు. 27 ఏళ్లుగా పదవ, ఇంటర్మీడియట్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన షేర్ హోల్డర్స్ పిల్లలకు పురస్కారాలు అందించినట్లు చెప్పారు. 2023- 24లో తొమ్మిది మంది విద్యార్థులకు పదివేల నగదు,ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు .కార్యక్రమంలో మేనేజర్ జే.పూర్ణయ్య, సిబ్బంది సిహెచ్. రాహుల్, కే. కౌశిక్,కే.కృష్ణ, పి.పద్మ పాల్గొన్నారు.

# సూపర్ 8కు చేరుకున్న బయ్యారం పోలీస్ టీం

### మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్న ఎస్సై రాజ్ కుమార్



**పినపాక,అక్టోబర్9 (నినాదం న్యూస్):** గోపాలరావుపేటలో జరుగుతున్న దసరా మెగాక్రికెట్ టోర్నమెంట్2లో బుధవారం రెండవ స్టేజ్ మ్యాచ్‌లో ఏదూళ్ల బయ్యారం పోలీస్‌టీం రంగాపూర్ టీం మధ్య పోటి జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన బయ్యారం పోలీస్ వారు ఓపెన ర్‌గా వచ్చిన సత్తిపండు 30 పరుగులతో మంచి ఆరంబాన్ని ఇచ్చారు.దింతో నిర్ణీత 8 ఓవర్లలో 63 పరుగులు సాధించారు. 64 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన రంగాపూర్ టీం కు పవర్ ప్లే లో రెండు ఓవర్ల బౌలింగ్ చేసిన ఎస్సై రాజ్‌కుమార్ బంతికి పని చెప్పడంతో ముఖ్యమైన రెండు వికెట్స్ రంగాపురం వారు కోల్పోయారు.దింతో ఆ టీంకు కోలుకోలేని దెబ్బ తగిలింది. చివరి వరకు పోరాడి పరాజయం పాలైన రంగాపురం టీం ప్రేక్షకుల మనసులను గెలిచారు. తొలి రెండు వికెట్స్ తీసిన బయ్యారం పోలీస్ టీం రథ సారథి ఎస్సై రాజ్‌కుమార్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నారు.ఈ అవార్డును పినపాక సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్ర బాబు, గ్రామస్తులు బొలిశెట్టి ప్రభాకర్ చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలను వీక్షించడానికి వచ్చిన క్రీడాకారులకు అభిమానులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలి పారు.వివిధ రకాల పువ్వుల కోసం అనేకరకాల ప్రయత్నం చేస్తారని చెరువులలో కుంటల్లో దిగకుండా జాగ్ర త్తలు పాటించాలన్నారు. ఎలాంటి గొడవలు జరగకుండా సద్దుల బతుకమ్మ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ వర్ధంతి.. నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కోరుట్ల, అక్టోబర్8 (నినాదం న్యూస్):** పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఉన్న పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ గంద్ర రాజు 8వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫ్లెక్సీకి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గంద్ర రాజు సతీమణి గంద్ర శిల్ప రాజ నరసింగ రావు, కౌన్సిలర్ లు సయ్యద్ అన్వర్, పోగుల ఉమా రాణి, ఎంబెరి నాగభూషణం, నాయకులు గడ్డం మధు, మురళీ, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తీదేడులో దుర్గా భవాని మాత పూజలు



**చింతపల్లి, అక్టోబర్ 9(నినాదం న్యూస్)**
మండలంలోని తీదేడు(వెంకటంపేట) గ్రామంలో శ్రీ దేవీ దుర్గా భవాని మాత శరన్నవరాత్రుల సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, కవిత దంపతులు, సొనగంటి కృష్ణామా చారి, నాగమణి దంపతులు, సొనగంటి శివ దంపతులు, బుధవారం పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యనిర్వాహక సభ్యులు మర్రు శ్రీదేవి ప్రభాకర్ రావు, తంగేడ అనూష దీపక్ ,కొరివి యాదగిరి భాగ్యశ్రీ, కాయితి ఇందిరమ్మ కొండల్ రెడ్డి, ఐతమోని మల్లయ్య భాగ్యమ్మ,రాసిక ఇద్ధిరాములు,మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్ నిర్మల, మర్రు మీనా రావు అర్చన,కాయితి జయమ్మ,కాయితి వసంతమ్మ,కాయితి యాదమ్మ, కాయితి రజిత విష్ణువర్ధన్ రెడ్డి,అంకం చెన్నయ్య లక్ష్మమ్మ,నున్నగోపుల శివ పుష్ప,మర్రు మంజుల వెంకటేశ్వర్ రావు,నెలపట్ల మురళి, జేజాల పర్వత రెడ్డి అలివేలు,మర్ల శంకరయ్య,ఐతమోని కార్తీక్, నిమ్మల ఇందిరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు



**నూతనకల్ అక్టోబర్ 9 నినాదం న్యూస్**
ఎక్సైజ్, స్థానిక పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి 20 కేజీల నల్ల బెల్లం, 10 లీటర్ల బెల్లం పానకం, నూతనకల్ మండల పరిధిలో జరిగింది. ఎక్సైజ్ సీఐ, నూతనకల్ సబ్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని బక్క హేమ్లతండా గ్రామం బద్యతండ ఆవాసంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారు చేయబోతున్న వ్యక్తి పట్టుపట్టారు. స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్సై మహేందర్ నాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండా వెంకటేశ్వర్లు

**కోదాడ, అక్టోబర్ 9 (నినాదం న్యూస్):**



హైదరాబాద్‌లో జరిగిన పిఆర్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోదాడకి చెందిన కొండా వెంకటేశ్వర్లుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తంగెల్ల జితేంద్రరెడ్డి, తీగల నరేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగరీ లక్ష్మి నారాయణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తితో వృద్దుడి ఆత్మహత్య

**చౌటుప్పల్,అక్టోబరు 09(నినాదంన్యూస్):**



పక్షవాతంతో బాదపడుతూ జీవితంపై విరక్తి చెందిన ఓ వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. సంస్థాన్ నారాయణపురం ఎండీవో కార్యాలయంలో అంటెండర్‌గా పనిచేసి రిటైర్డ్ అయిన బసరాజు నర్సింహులు(62) చౌటుప్పల్‌లో నివాసముంటున్నాడు. గత కొన్ని సంవత్సరాల నుండి పక్షవాతంతో బాదపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెందిన నర్సింహులు పురుగుల మందు తాగాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య బసరాజు సుగ్నమ్మ ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెనొప్పితో హెడ్ కానిస్టేబుల్ మృతి

**చౌటుప్పల్,అక్టోబరు 09(నినాదంన్యూస్):**



హైవే పెట్రోలింగ్‌లో డ్యూటీ చేస్తున్న హెడ్‌కానిస్టేబుల్ యాదగిరి గుండెనొప్పితో బుధవారం మృతిచెందినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. పెట్రోలింగ్ డ్యూటి చేస్తున్న యాదగిరి హఠాత్తుగా గుండెనొప్పి రావడంతో ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. ప్రస్తుతం యాదగిరి నల్గొండ జిల్లా తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్నారు.

## దుర్గమ్మ తల్లికి ముక్కుపుడక సమర్పణ



**చౌటుప్పల్ అక్టోబర్ 9(నినాదం న్యూస్)**
దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లింగోజీ గూడెం గ్రామంలో కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి తల్లికి ముక్కుపుడక కానుక సమర్పించిన పర్నె రజిత శివారెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు పర్నె శివారెడ్డి కమిటీ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, వాళ్ళందాసు సతీష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పు శ్రీశైలం ఆర్థిక సాయం

**చింతపల్లి, అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
మండలంలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన గునిగంటి నర్సింహా గౌడ్ మృతి చెందాడు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పు శ్రీశైలం బుధవారం తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరసింహా మృతి పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు.అనంతరం కుటుంబ సభ్యులు శ్రీను,మధులను ఓదార్చి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మేటి బజారు, మాల్ మార్కెట్ డైరక్టర్ గౌని జంగయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య, గీతకార్మిక అధ్యక్షులు గౌని రవి, గౌడసంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్య, యాచారం యాదయ్య, అనంతుల మల్లేష్, అల్వాల జంగయ్య, చిక్కొండ జంగయ్య, ఏకరి వెంకటయ్య, అల్వాల రాఘవులు ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్)**
వరంగల్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా అధికారుల సంఘం, టీఎన్జీవోస్, టీజీఓస్, వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి శాఖల వారీగా కేటాయించిన స్థలాలలో ఉంచి ఉత్సాహంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఐఏఎస్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండుగ అని, ప్రత్యేకించి తెలంగాణలో మహిళలు జరుపుకునే అతిపెద్ద పండుగ అని తెలిపారు. వివిధ శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి అన్ని శాఖల మహిళా ఉద్యోగులతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ వారితో కలిసి బతుకమ్మ ఆట ఆడి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.వరంగల్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగ మహిళలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం



చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికీ సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్, జడ్పీ సీఓ రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ,జిల్లా పశు, వైద్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ, ట్రెజరీ అధికారి పార్థసారథి,డి ఆర్ డి ఓ కౌసల్య,డి డబ్ల్యూ ఓ హైమావతి, మెప్మా రేణుక, టి జి ఓ ఎస్ జిల్లా బాధ్యులు ఫణి కుమార్, ట్రేస్సా బాధ్యులు ఇక్బాల్, రాజ్ కుమార్, రియాజ్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమా నాయక్, టీఎన్జీవోస్ జిల్లా బాధ్యులు గద్దల రాజు, వంశీ, దుర్గారావు, మధుచంద్ర, శంకేష్ రాజేష్, పాలకుర్తి మధు, రజనీకాంత్, రామకృష్ణ, చిరంజీవి,కిరణ్ కుమార్, గణేష్,కుమార్, సుమన్ జిత్ర, దేవేందర్, ఆనంద్ రావు, యూసఫ్ ,రాజేశ్వరి, శ్వేత, శ్రీ కల, ప్రియాంక, రమాదేవి, నాల్గవ తరగతి ఉద్యోగులు భాను ప్రకాష్, మల్లేశం, మనీలా తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణ పనుల శంకుస్థాపనలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్)**
ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం నాడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామం నందు సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం కోసం వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు కోసం ఎవరు ఎన్ని ఆటంకాలు ఎదురైనా 80 ఫీట్ల రోడ్డును వేయించి అలాగే రోడ్డు మార్గంలో ఇండ్లు కోల్పోతున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తానని అన్నారు.



ప్రతిపక్షాల వారి మాటలు నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్కరిని ఆదుకునే ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం ప్రభుత్వం 3500 ఇండ్లు కేటాయించగా సిఎం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గం దళిత నియోజకవర్గం అని చెప్పి 5000 వేల ఇండ్ల మంజూరు చేయాలని అని కోరానని అన్నారు. అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే టోల్ ఫ్రీ నెంబర్ 8096107107కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే వారు పరిష్కార దిశగా ముందుకు తీసుకు వెళ్తాను అని ఆయన అన్నారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జన్ను శిభరాణి అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలను అభివృద్ధి చేస్తాం

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి**

**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్)**
దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో త్వరలోనే పలు ఆలయలు అభివృద్ధి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సి పాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ రాంనగర్ లోని కొండా క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖిల వరంగల్ ఉత్సవ కమిటీ, శివాలయం ఆలయ కమిటీ, ఆలయాల కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆలయాల అభివృద్ధి కొరకు పలు సూచనలు విన్నవించగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సానుకూలంగా స్పందించారు. త్వరలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి



తీసుకెళ్లి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో త్వరలోనే పలు ఆలయలు అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టాక్ బోర్డు మెయింటైన్ చేయాలి



- రైతులకు కొనుగోలు చేసిన దానికి బిల్లులు ఇవ్వాలి
- ఫైల్‌లను అధికారులు ప్రతివారం తనిఖీ చేస్తారు
- యజమానులు అందుబాటులో ఉండాలి
- ఓ ఫామ్‌లు కచ్చితంగా ఉండాలి
- రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందజేయాలి
- జిల్లా వ్యవసాయ అధికారిని విజయనిర్మల

**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 09(నినాదం న్యూస్ )**
విత్తనాలు ఎరువులు పురుగు మందుల విక్రయాల్లో ఫర్టిలైజర్ షాపుల డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏడిఏ విజయ్ చంద్ర అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ డీలర్లకు అమ్మకాలపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఫర్టిలైజర్ షాపులో స్టాక్ బోర్డును విధిగా ఉంచాలని, రైతులు కొనుగోలు చేసిన వాటికి బిల్లులను అందించాల న్నారు. ఫైల్‌లను అధికారులు ప్రతివారం తనిఖీలు నిర్వహించినప్పుడు యజమానులు అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలలు,ఎరువులను అందజేయాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అతిక్రమిస్తే 1985 ఫర్టిలైజర్ యాక్ట్,ఈసీ యాక్ట్ 1955 ప్రకారం షాప్‌లో ఉండే స్టాక్‌ను సిజ్ చేయడం జరుగుతుందని అలాగే 3 నెలల నుండి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంటుందన్నారు. ఎరువుల బస్తాలను మరి ఇతర బస్తాలలో నింపరాదన్నారు. ఒకే రైతుకు అధిక మొత్తంలో ఎరువులను అమ్మకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ఏవో వీరా సింగ్,ఫర్టిలైజర్ షాప్ డీలర్లు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

**ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కాలం శ్రీనివాస్ రెడ్డి**



మరిపెడ డివిజన్ ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మరిపెడ ఏడిఏ విజయ్ చంద్ర సమక్షంలో ఫర్టిలైజర్ డీలర్లంతా ఏకగ్రీవంగా కాలం శ్రీనివాస్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా రవి,ఉపాధ్యక్షులుగా రవీం దర్, సహాయ కార్యదర్శిగా రవీందర్ రెడ్డి, సభ్యులుగా జడల సురేందర్,హరీష్ ఎన్నిక య్యారు. ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కాలం శ్రీని వాస్ రెడ్డి ఫర్టిలైజర్ షాప్ డీలర్లకు ధన్యవాదాలు తెలిపారు.

## దసరా పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్ఐ

**తుంగతుర్తి,అక్టోబర్ 9(నినాదం న్యూస్):**



మండల పరిధిలోని అన్ని గ్రామాలలో దసరా పండుగను ప్రశా ంత వాతా వరణంలో జరుపు కోవాలని నాగారం ఎస్సై ఐలయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో గ్రామస్తులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మాట్లాడుతూ పండగ సమయాలలో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు



**చింతపల్లి, అక్టోబర్ 9 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని శ్రీ గట్టుపతి వెంకటేశ్వర స్వామి ఆలయ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాల సంద ర్భంగా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి మాతగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిత్యని సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమా లను ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు ఆదిత్యని మహేందర్ శర్మ, ఆదిత్యని భాస్కర శర్మ, ఆదిత్యని కిరణ్ కుమార్ శర్మ, మాజీ సర్పంచులు ముచ్చర్ల యాదగిరి, నట్వ గిరిధర్, మండల బిజెపి అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, గురుస్వామి చెనమోని రాములు స్వామి, మాజీ ఎంపిటిసి నల్లవెల్లి సదానందం, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, వి కె.శ్రీనివాస్, చెట్లపల్లి సత్యనారాయణ,నరసింహారావు, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాల్సిందే

**- బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**
**- ఇంజనీరింగ్ పనుల బిల్లుల చెల్లింపుకై క్షేత్రస్థాయి పరిశీలనలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్)**
ఇంజనీరింగ్ సంబంధిత నిర్మాణ పనుల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. అభివృద్ధి పనులు పూర్తయి బిల్లుల చెల్లింపు కోసం సిద్ధంగా ఉన్న వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ పరిధిలోని హంటర్ రోడ్ లోని దుర్గదేవి కాలనీ, ప్రశాంత నగర్ కాలనీ, ఫేజ్-3 లోటస్ కాలనీ, వంగాపహాడ్‌లోని కమ్యూనిటీ హాల్, యాదవ నగర్ ప్రాంతంలో నిర్మిత రోడ్‌ను కొలతలు వేసి పరిశీలించారు. వంగపహాడ్‌లో నిర్మించిన ఎస్‌సి కమ్యూనిటీ హాల్ పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వరంగల్ ప్రాంతంలో స్థంభంపల్లి, గాడిపెల్లి, నక్కలపెల్లి, శంభునీపేట్, రంగశాయి పేట్ ప్రాంతాల్లో పర్యటించి కొలతలు వేసి డ్రైన్‌లు సిసి రోడ్‌ల పొడవు వెడల్పుతో పాటు నాణ్యతను ఎంబి బుక్‌తో సరిపోల్చి పరిశీలించారు. అనంతరం హంటర్ రోడ్ ప్రాంతంలో పర్యటించి వివిధ దుకాణాల ట్రేడ్ లైసెన్సులను తనిఖీ చేసిన కమీషనర్ ట్రేడ్ లైసెన్స్‌లు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్న మారుతి సుజుకి షో రూం, టైల్స్ దుకాణంతో పాటు పెట్రోల్ బంక్ వారికి పెనాల్టీలు విధించాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రాజయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఇన్చార్జ్ ఈఈ సంతోష్ బాబు, డిఈలు అజ్మీరా, శ్రీకాంత్,రవి కిరణ్, శానిటరీ సూపర్ వైజర్లు భాస్కర్, నరేందర్, ఏఈలు రాగి శ్రీకాంత్, మేనక, శానిటరీ ఇన్స్పెక్టర్ భాషా, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ ఖాదీ బండార్ షోరూం ప్రారంభం



**సూర్యాపేట, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్)**
వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే లక్ష్యంగా ఖాదీ బండార్ నూతన వస్త్ర షోరూంని ప్రారంభించినట్లు నిర్వాహకులు కత్తుల రవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ ఖాదీ బండార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఫాస్టర్ బాబురావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు రవి మాట్లాడుతూ ఖద్దరు వస్త్రాల వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలను అందించడమే కాక పాటు సరసమైన ధరలకే కోరుకున్న వస్త్రాలు ఈ షోరూం లభించను న్నట్లు తెలిపారు. ఇచ్చట ఎమ్మెల్యే ఖాదీ,కాటన్ ఖాదీ,పొందూరు ఖద్దర్, మట్కా ఖద్దర్ లతో పాటు పలు రకాల ఖాదీ బండార్ వస్త్రాలు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. గత 20 ఏళ్లుగా వస్త్ర రంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలు పొంతున్నామని,అదే మాదిరి గానే ఖాదీ బండార్ వస్త్ర ప్రపంచాన్ని కూడా ప్రజలు ఆదరిస్తారని ఆకాంక్షిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కత్తుల అరుణ,జాన్ మార్క్, గాబ్రియేల్,మీసాల ప్రభుదాస్, ప్రేమ్ కుమార్, చింత జాన్ విల్సన్,పరశురామ్,అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకుల వితరణ




**తుంగతుర్తి,అక్టోబర్ 9(నినాదం న్యూస్):**
నాగారం మండల పరిధిలోని ఫణిగిరి,డి.కొత్తపల్లి గ్రామ పంచాయతీల సిబ్బందికి బుధవారం నిత్యవసర సరుకులను ఎంపీఓ మారయ్య అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీఓ మారయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులను ప్రతినెలా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో అన్న ప్రసాద వితరణ**




**డోర్నకల్ అక్టోబర్ 09(నినాదం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని బూరుగుపాడు గ్రామంలో దుర్గమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద కార్యక్రమంలో డోర్నకల్ మండల యువజన కాంగ్రె స్ నాయకులు ఇస్లా వత్ అనిల్,సోషల్ మీడియా ఇంచార్జ్ అజ్మీర తరుణ్ పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగింది. వారి వెంట భూక్యా శంకర్,బాధవత్ భాస్కర్, బాధవత్ రాందాస్,శోభన్, ఇస్లావత్ వినోద్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్య పరిరక్షణకై ప్రభుత్వం కృషి



**అల్వాల్, అక్టోబర్ 9( నినాదం న్యూస్) :** వైద్య క్యాంపు లతో ప్రమాదకరమైన వ్యాధులను ముందస్తు గా గుర్తించి తగిన చికిత్స పొంది ఆరోగ్యం పరిరక్షించు కోవచ్చని డిసి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారంఈ ఎస్ ఐ ఎస్ ఐ ఎన్, ఎస్ ఐ ఎస్ సహకారంతో పంజాబీ కమ్యూనిటీ హాల్ లో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎమ్ హెచ్ ఓ రజిని ప్రారంభించారు. వస్తారు దాదాపు 250 మంది కార్మికులకు జనరల్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్, సిబ్బంది, చిత్తారి, జి శేఖర్ కే వెంకట్, డాక్టర్ గోపిక ,డాక్టర్ జోష్ ని జోష్ సిబ్బంది పాల్గొన్నారు

## అల్వాల్ మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు



**అల్వాల్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** అల్వాల్ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో జరిగిన బతుకమ్మ సంబరాలు వైభవంగా నిర్వహించుకున్నారు. ముఖ్య అతిథులుగా అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి. వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి వేడుకలను ప్రారంభించారు. మున్సిపల్ మహిళా ఉద్యోగులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరి జీవితంలో వెలుగులు నిండాలన్నారు. పూలను పూజించే సాంస్కృతి తెలంగాణ సొంతమన్నారు. సద్దుల బతుకమ్మ దసరా పండుగలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమహిళా ఉద్యోగులు ఈ ఈ శ్రీకాంతి, ఏఎమ్ హెచ్ఓ రజిని, ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, మున్సిపల్ అధికారులు నరసింహారెడ్డి, స్వామి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకలు మహిళలకు ప్రీతికరం

- **కార్పొరేటర్ శ్రావణ్ కుమార్**



**అల్వాల్, అక్టోబర్9 (నినాదం న్యూస్) :** బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని మచ్చ బొల్లారం నల్లా పోచమ్మ గుడి సమీపంలోని సిటిజెన్ కాలనీలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో మహిళలు సంప్రదాయ బద్ధంగా తీరక పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఉత్సవముగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి కార్పొరేటర్ శ్రవణ్, రాధా, డి. వెంకటేష్, పి. మల్లికార్జున్ గౌడ్, గోపు రమణ రెడ్డి , పి. మల్లికార్జున్ యాదవ్, మొయ్యి సుజాత , రజనీకాంత్ , శాస్త్రి, అనామి రెడ్డి , అజిత్ సాయి, ప్రదీప్, రమేష్ దేవాలయ బాధ్యులు శ్రీనివాస్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమృత మార్బుల్ గ్రానైట్ టైల్స్‌ను ప్రారంభించిన మాజీ సుడా చైర్మన్



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్ ) :** మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భూమరాజు శ్రీనివాస్ అమృత మార్బుల్ గ్రానైట్ టైల్స్ ని ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి వి రామకృష్ణారావు ఈ ప్రారంభోత్సవం లో వీరితోపాటు,మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు దండుబోయిన శేఖర్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు



**నినాదం న్యూస్, కోరుట్ల (అక్టోబర్ 8) :** పట్టణంలోని ఎంపీ డి ఓ కార్యాలయంలో ఐ కే పీ ఆధ్వర్యంలో బుధవారం ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. పూలతో చేసిన బతు కమ్మ చుట్టూ పాటలు పాడుతూ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డి ఓ రామకృష్ణ, ఎంపీ ఓ కృపాకర్, ఐ కే పీ సిబ్బంది, పంచాయితి సెక్రటరీ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గంటల వ్యవధిలోనే తల్లి కొడుకు మృతి

### ములుకనూరులో విషాదం.. చందాలతో అంత్యక్రియలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో బుధవారం విషాదం చోటు చేసుకుంది. అనారోగ్యంతో తల్లి కుమారుడు గంటల వ్యవధిలోనే మృతి చెందడం పలువురిని కలచివేసింది స్థానికులు తెలిపిన వివరాల మేరకు చిదురాల లక్ష్మణ్ లక్ష్మణ్ అతని భార్య భాగ్య కూలీ పని చేస్తూ జీవనం సాగించేవారు. రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబంలో ఆరోగ్య సమస్యలు వెంటాడగా చికిత్స చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. భాగ్య మూడేళ్ళ క్రితం నడుము పడిపోయి మంచానికి పరిమితమైంది. కొడుకు సాయికిరణ్ ఒక సంవత్సరం కాలంగా క్యాన్సర్ వ్యాధితో పోరాడుతున్నాడు. ఈ క్రమంలో వారి ఇంటి అవసరాలకు, వైద్యానికి డబ్బులు లేక చాలా ఇబ్బంది పడ్డారు. అనారోగ్యంతో పోరాడుతూ ఆ తల్లి కొడుకులు బుధవారం రోజు గంటల వ్యవధిలోనే చెందారు. దహనం సంస్కారాలు చేసేందుకు సైతం స్తోమత లేకపోవడంతో గ్రామస్తులు స్పందించారు. మృతి చెందిన వారికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషాదం ఘటన చూసిన స్థానికులు కంటతడి పెట్టారు.

## కష్టానికి దక్కిన ఫలితం

- **ప్రతిభ చాటిన యువకుడు**
- **ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పెండం హరీష్**



**మల్లాపూర్, అక్టోబర్ 09 (నినాదం న్యూస్):** తెలంగాణలో టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం డీఎస్సీ నిర్వహించారు. ఇటీవల విడుదలైన డీఎస్సీ ఫలితాలలో మల్లాపూర్ మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామానికి చెందిన పెండం హరీష్ ఎస్ జి టి ఉపాధ్యాయుడిగా నిలిచాడు. కష్టపడితే చాలు ఫలితం వెతుక్కుం టూ వస్తుందని నిరూపించాడు. టీచర్ జాబ్ సాధించడమే లక్ష్యంగా చేసిన ప్రయాణంలో సఫలీకృతుడయ్యాడు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా లక్ష్యాన్ని ఛేదించాడు. ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలన్న కల నెరవేరింది. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడంతో వారి కుటుంబంలో సంతోషం వెల్లువిరిసింది. గ్రామానికి చెందిన యువకుడు ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం తో గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పల్లెల్లో నుండే ఆణిముత్యాలు బయటకు వస్తారని , నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాతగా ఉంటాడని గ్రామస్తులు కొనియాడారు.

# 2029 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేద్దాం

- **సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి**
- **స్థానిక సంస్థల్లో బీజేపీ బలపడితే వచ్చే అసెంబ్లీలో అధికారం మనదే**
- **బీజేపీ రాష్ట్ర నాయకులు వేముల నరేందర్ రావు**



**వనపర్తి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 09 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 2029 ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వ ఏర్పాటు కోసం పనిచేద్దామని ఆయన అన్నారు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్లో వనపర్తి అసెంబ్లీ సభ్యత్వ సమన్వయకర్త మున్నూరు రవీందర్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ సమీక్ష సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఏ ఇతర రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల నిర్మాత్మక బలం బిజెపి కార్యకర్తల కృషి కారణంగా ఈ దేశంలో బిజెపి పలు రాష్ట్రాల్లో అధికారాన్ని చేపడుతుందని అన్నారు గుజరాత్ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ గోవా రాష్ట్రాల మాదిరి హర్యానాలో కూడా బిజెపి పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించిందని అలానే 2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికార దిశగా పయనిస్తుందని అందుకు ప్రతి ఒక్కరం పార్టీ బలోపేతం కోసం పనిచేస్తే అధికారం చేపట్టడం పెద్ద సమస్య కాదని అందుకు ఈ రాష్ట్రంలో ఆ దిశగా ప్రజలు గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి సాధించిన 77 లక్షల 45 వేల ఓట్లలో 75% మందిని బిజెపి సభ్యులుగా నమోదు చేయించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు ప్రజల కోసం పనిచేసేందుకు మంచి అవకాశం వస్తుందని అందుకు ప్రతి ఒక్కరు కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. సభ్యత నమోదు సమన్వయకర్త మున్నూరు రవీందర్ జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో సభ్యత నమోదు చురుకుగా సాగుతుందని అసెంబ్లీ నియోజకవర్గం దాదాపు 15 వేల సభ్యతాలు నమోదు అయ్యాయని ఈనెల 15 వరకు పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ సభ్యత నమోదు 35 వేల సభ్యత నమోదు దిశగా ప్రతి ఒక్కరం కలిసి పని చేద్దామని వారు కోరారు దేశంలో భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ఎన్నో సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రాంతంలో బిజెపి పార్టీ అధికారం దిశగా పని చేస్తుందని అందుకు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం తో పాటు ప్రజా సమస్యలపై పోరాడితే తప్పనిసరిగా అధికారంలోకి బిజెపి పార్టీ వస్తుందని వారు తెలిపారు ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలో హామీల అమల్లో పూర్తిగా విఫలం చెందిందని తదుపరి సంస్థ గత కమిటీల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉద్యమ కార్యాచరణ తీసుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా సభ్యత కన్వీనర్ రాకాసి లోకనాథ్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు జిల్లా ఉపాధ్యక్షుడు బండారు కుమారస్వామి గౌని హేమారెడ్డి రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శి బోయల రామ్మోహన్ జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మహిళా మోర్చా మాజీ జిల్లా అధ్యక్షురాలు కల్పన మోర్చాల జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ రాజశేఖర్ గౌడ్, రవి నాయక్ ఎండి ఖలీల్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సూగూరు లక్ష్మి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి ఓ బి సి మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ మండల అధ్యక్షులు అజయ్ గౌడు బుచ్చిబాబు గౌడ్ కావలి తిరుపతయ్య తిరుపతిరెడ్డి విజయవర్ధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు సూగురు రాము మామిళ్ళపల్లి రాయన్న నవీన్ చారి వాకిటి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

- **ధర్నాకు దిగిన అన్నదాతలు**
- **బీఆర్ఎస్ నాయకులను మార్గమధ్యంలోనే అరెస్టు చేసిన పోలీసులు**
- **అడుగడుగునా భారీ బందోబస్తు**



**కొడంగల్ నినాదం :** ప్రకృతి వైపరీత్యాలను అధిగమించి రేయింబవళ్లు చెమటోడ్చి కష్టపడి, తానింత తిని దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు రోడ్డెక్కిన పరిస్థితి కొడంగల్ నియోజకవర్గంలో చోటుచేసుకుంది. కొడంగల్ అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన అభివృద్ధి లో భాగంగా,నియోజకవర్గ పరిధిలోని పోలేపల్లి, హకీంపేట్, లగచర్ల, రోటిబండా తాండ, పులిచర్ల కుంట తాండాలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి సిద్ధమైన సందర్భంగా ఇక్కడి రైతులు ఫార్మా కంపెనీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇప్పటికే పలుమార్లు ధర్నాలు, నిరసనలు,చేపట్టి, అధికాలకు పలుమార్లు వినతిపత్రం అందజేశారు.అయినా ఇవేవీ పట్టించుకోకుండా ప్రభుత్వం మాత్రం తనపని తను చేసుకుంటూ పోతుంది మరోవైపు స్థానిక రైతుల రిలేనిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉన్నట్టుండి రైతుల ధర్నాలు, రిలేనిరాహార దీక్షలు ఇవన్నీ గమనించిన బిఆర్ ఎస్ నాయకులు రైతుల పక్షాన అండగా నిలవాలని భావించి, బుధవారం రోజు పోలేపల్లి ఎల్లమ్మ తల్లి దేవాలయం నుండి దుద్యాల మండల కేంద్రం వరకు రైతులతో కలిసి పాదయాత్ర చేయడానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడికక్కడ పోలీసు బలగాలను ఏర్పరచి పాదయాత్రను అడ్డుకోడానికి సిద్ధపడింది.బుధవారం తెల్లవారక ముందే పోలీసులు ఎక్కడికక్కడ బిఆర్ ఎస్ నాయకులను కొందరిని ముందస్తుగానే అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు.తుంకిమెట్ల నుండి పోలేపల్లి, దుద్యాల గేటు నుండి పోలేపల్లి వెళ్ళే దారుల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకుని ఎలాంటి వాహనాలు పోలేపల్లి చేరుకోకుండా కట్టుదిట్టంగా పనిచేశారు.పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసుకోకముందే అధిక సంఖ్యలో రైతులు బిఆర్ ఎస్ నాయకులు ఎల్లమ్మ తల్లి దేవాలయం చేరుకుని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ల రాకకోసం ఎదురుచూస్తూ కూర్చున్నారు.పాదయాత్ర కై హైదరాబాద్ నుండి బయలు దేరిన మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లతో పాటు స్థానిక నాయకులు శేరినారాయణ రెడ్డి, చాంద్ పాషా, మహేందర్ లను తుంకిమెట్ల జాతీయ రహదారిపై అప్పటికే ఎదురు చూస్తున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని పరిగి పోలీసు స్టేషన్ కి అటునుంచి షాద్ నగర్, జడ్చర్ల, కొత్త కోట పోలీసు స్టేషన్ లకు తరలించారు.

పోలేపల్లిలో చోటు చేసుకున్న ఉద్రిక్తత మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్న విషయం తెలుసుకున్న పోలేపల్లి ఎల్లమ్మ తల్లి దేవాలయం లో పాదయాత్రకు సిద్ధంగా ఉన్న రైతులు, బిఆర్ ఎస్ నాయకులు వడిసెల రాయి వేగంతో హకీంపేట్ చౌరస్తా వరకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బయటకు వచ్చారు.హకీంపేట్ చౌరస్తాలో పోలీసులు ఏర్పాటు చేసిన భారీకేడ్లను, పోలీసులను దాటుకొని వచ్చి రోడ్డు పై ధర్నా కొనసాగించారు.తమ నాయకులను తక్షణమే విడుదల చేయాలని,ప్రజాస్వామ్యంలోశాంతియుత పాదయాత్ర అడ్డుకోవడమేంటనీ,తమ నాయకులను వదిపెట్టే వరకు పాదయాత్ర కొనసాగించమని ధర్నాకు దిగారు. ధర్నా లో బిఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ చావడానికైనా సిద్ధపడతాం కానీ గుంట భూమిని కూడా వదులుకోమనీ,కారంపొడి మెతుకులు తినైనా బ్రతుకుతాం కానీ ఫార్మా ను మాత్రం సహించమంటూ నినాదాలు చేశారు. కొండారెడ్డి పల్లె కు ఓ న్యాయం-కొడంగల్ కు మరో న్యాయంలి -కోట్ల మైపాల్

ఇక్కడి ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్ల ద్వారా అధికారం ఇస్తే ఎలాంటి కలుషితం లేని సోలార్ కంపనీ ని ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డి పల్లిలో నిర్మించి,సస్యశ్యామలంగా ఉన్న కొడంగల్ ను మాత్రం ఫార్మా ఏర్పాటు చేసి కలుషితం చేయుటకు పూనుకోవడం సమంజసం కాదని, ఇదేనా కొడంగల్ ప్రజలపై రేవంత్ రెడ్డి ప్రేమ అని ఘాటుగా ప్రశ్నించారు. ఫార్మా ఏర్పాటు చేయడమంటే ముందు ఇక్కడి రైతుల శవాలపై నడవడమే తప్ప ఇంకోటి కాదన్నారు.హైదరాబాద్ శివార్లలో 14 వేల ఎకరాల భూమి ఫార్మా కు కేటాయించారనీ, దానిని వదిలేసి,కొడంగల్ ను కలుషితం చేయాలని భావించి ముఖ్యమంత్రి సోదరుల స్వలాభాలకోసమే కొడంగల్ లో ఫార్మా ఏర్పాటు అన్నారు. కేసీఆర్ సార్ మమ్మల్ని కాపాడాడానికి నువ్వు బయటకు రా!లి-సురేష్ రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన అంతం చేసి కొడంగల్ బిడ్డలను కాపాడడానికి కెసిఆర్ సార్ బయటకు రావాలని ఆవేదన వ్యక్తంచేశారు.కొడంగల్ ప్రజలపై ముఖ్యమంత్రి కి ఎందుకంత కోపం ఉందని, కోపం ఉంటే అభివృద్ధి చేయకున్న ఫర్వాలేదు కానీ విషం చిమ్మే ఫార్మా కంపనీతో మా ప్రాంతం కలుషితం చేయకని రేవంత్ రెడ్డిని కోరారు.ఈవిధంగా జోరందుకున్న ధర్నాను విరమింపజేసేందుకు, ధర్నా కేంద్రానికి దుద్యాల తహసీల్దార్ ను పిలిపించి వినతిపత్రం అందజేశారు.

## క్రీడలతో మానసిక, శారీరక ప్రశాంతత లభిస్తుంది

- **సామాజికవేత్త, జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సభని వెంకట్**
- **క్రికెట్ మ్యాచ్‌రిలో గెలుపొందిన టీంలకు బహుమతులు ప్రధానం**



**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** శాతవాహన విశ్వవిద్యాలయం దివంగత క్రికెట్ కోచ్ లవణ్ కుమార్ స్మారకార్థం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో పది రోజులుగా నిర్వహించిన క్రికెట్ ట్రోఫీ బుధవారంతో ముగిసింది. ఈ ట్రోఫీ లో గెలుపొందిన విజేతలకు ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ మొదటి విజేతగా నిలిచిన జట్లకు నగదు రూపంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకులు, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని క్రీడల్లో చురుగ్గా రాణించాలని అన్నారు. విద్యార్థులు 10 రోజులపాటు ఎంతో ఉత్సాహంతో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల యువకులు పాల్గొనడం మంచి పరిణామమని ఈ ఒక ట్రోఫీని ఆదర్శంగా తీసుకొని అన్ని మండలాల్లో యువకులు మ్యాచులు నిర్వహిస్తే నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని సబ్బని వెంకట్ భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున గ్రామీణ క్రీడలను ప్రోత్సహించే విధంగా పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు. ఈ మ్యాచ్ కండక్ట్ చేసిన ఆర్గనైజర్స్ ను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## దళిత బంధు రెండో విడత నిధులు వెంటనే విడుదల చేయాలి

- **ఆర్థికంగా నష్టపోయిన దళితులను ఆదుకోండి**
- **దళిత రత్న అవార్డు గ్రహీత ప్రభు**



**జమ్మికుంట అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలో దళితులకు రెండో విడత రాని లబ్ధిదారులకు వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగారిగారి ప్రీతం ను హైదరాబాదులోని డి ఎస్ ఎస్ భవన్లోని తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దగాపడ్డ దళిత బంధు రెండో విడత పథకాన్ని వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగిందని దళిత రత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) అన్నారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ... నాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి దళిత బంధు పథకం ప్రవేశ పెట్టారని ఆ పథకం ద్వారా నియోజక వర్గంలో ఒక్కక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మంజూరు చేయగా అట్టి పథకంలో మొదటి విడుతలో ఐదు లక్షల విడుదల చేయగా, వివిధ వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్న తరుణంలో షాపులకు అద్దె కట్టలేని పరిస్థితుల్లో అదనంగా అప్పులు చేస్తూన్నారని, రెండో విడత 5 లక్షల రూపాయలు విడుదల చేస్తే వారి జీవితాలు అభివృద్ధి చెందుతాయనే ఆశతో నెట్టుకుంటూ వస్తున్నారని తెలిపారు, మిగత రెండో విడత లబ్ధిదారులు సుమారు 5 వేల మందికి శాసనసభ ఎన్నికల కోడ్ నిలిపివేయడం జరిగిందని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు గడిచిన హుజురాబాద్ నియోజకవర్గం లోని దళితులకు రెండో విడత దళిత బంధు కోసం లబ్ధి దారులు వివిధ ప్రజా సంఘాలు , దళిత నాయకులు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండో విడత కోసం న్యాయ పోరాటం చేస్తున్నటువంటి నాయకులను అక్రమ అరెస్టులు చేస్తూ పోలీసులు భయభ్రాంతులకు గురి చేస్తూ అణిచివేస్తున్నారని తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హుజురాబాద్ నియోజకవర్గం లో పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన దళిత బంధు రెండో విడత పథకాన్ని వెంటనే విడుదల చేసి లబ్ధిదారులను ఆర్థికంగా ఆదుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కు విజ్ఞప్తి చేశారు

## ఎస్సీ వర్గీకరణకు నిరసనగా ర్యాలీ

### పాల్గొన్న హుజురాబాద్ నాయకులు

**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్ ) :** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ లేకుండా 11 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తున్న రేవంత్ రెడ్డి మాదిగలకు తీవ్ర అన్యాయం చేశారు. దీనికి నిరసన వ్యక్తం చేస్తు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అన్ని ఉద్యోగ నియమకాలు వర్గీకరణ చట్టం చేసిన తర్వాతనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు బుధవారం కరీంనగర్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జరిగిన నిరసన ర్యాలీలో హుజురాబాద్ నియోజక వర్గ నాయకులు వాహనాలలో తరలివెళ్లి పాల్గొనడం జరిగింది. నల్ల జెండాలతో డప్పులతో ప్రదర్శన చేస్తూ,ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి, మాదిగ ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు , మహిళా నాయకులు ఎండ తీవ్రతను లెక్కచేయకుండా నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీని కరీంనగర్ నగర వీదుల గుండా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ ర్యాలీలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ , రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షుడు ఆడేపు సురేందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తడికమళ్ళ



శేఖర్, ఎలబోతార%శీ% మాజీ సర్పంచ్ నమిండ్ల రవీందర్, మండల అధ్యక్షుడు రొంటాల రాజ్ కుమార్ , రిటైర్డ్ హెడ్ పోస్ట్ మాస్టర్ ఇల్లందుల సమ్మయ్య, రిటైర్డ్ టీచర్ బొడ్డు ఐలయ్య, సీనియర్ కళాకారుడు రాం రాజేశ్వర్, మాట్ల రమేష్ , మొలుగూరి ప్రభాకర్ , రాం సారయ్య, ఆడేపు నర్సయ్య, ఆకునూరి అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వేడుకలు జరుపుకోవాలి

**అల్వాల్, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** దేవి నవరాత్రు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఆల్వాల్ లోని పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి. అనంతరం కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దేవి శరణన్న నవరాత్రులు వేడుకలు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో శాంతి సౌభాగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్, ప్రేమ్, సయ్యద్ సాజిత్, గణేష్, పాల్గొన్నారు



# సద్దుల బతుకమ్మకు సర్వం సిద్ధం

- మహిళలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు కలుగకుండా ఏర్పాట్లు
- మున్సిపల్ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ వేడుకలు
- మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్





**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 14 చోట్ల మహిళలు ఆడుకోవడానికి ఏర్పాటు చేశామని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఆవరణంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జమ్మికుంట మున్సిపల్ పరిధిలో 14 చోట్ల బతుకమ్మ ఆడుకోవడానికి ఏర్పాట్లు చేశామని చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో భారీ ఎత్తున సౌండ్ సిస్టం లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీనితోపాటు జమ్మికుంట పట్టణంలోని నాయిని చెరువు అలాగే కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద భారీ ఏర్పాట్లు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. బతుకమ్మ ఆడిన అనంతరం మహిళలు ఆబాది జమ్మికుంట కు వెళ్లే దారిలో గల రోడ్డం వద్ద నిమజ్జనం చేయడానికి అక్కడ కూడా లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో ఉన్న మురికి నీటిని తొలగించి స్వచ్ఛమైన నీటిని నిలువ చేయడం జరిగిందని తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో పవిత్రంగా పూజించి నిమజ్జనం చేసే పెద్ద బతుకమ్మను స్వచ్ఛమైన నీటిలో నిమజ్జనం చేయడానికి మున్సిపల్ పాలకవర్గం అన్ని చర్యలు తీసుకుందని ఆయన తెలిపారు. కాలేజీ గ్రౌండ్ లో నాలుగు ట్రాక్టర్లను ఏర్పాటు చేశామని మహిళలు బతుకమ్మ ఆడుకున్న తర్వాత ఆ పూలను ఆ ట్రాక్టర్ లో వేస్తే మేమే తీసుకువెళ్లి నిమజ్జనం చేస్తామని మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని కమిషనర్ తెలిపారు. సుమారు 22 లక్షల రూపాయల నిధులతో తొమ్మిది రోజులపాటు నిర్వహించుకుని బతుకమ్మ ఏర్పాట్లకు ఖర్చు చేయడం జరిగిందని మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు ఘనంగా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అందమైన వాతావరణంలో మహిళలు సద్దుల బతుకమ్మను జరుపుకోవాలని వారందరికీ సద్దుల బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నానని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ మహేష్ పాష పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో వెలిచాల



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి బుధవారం హైదరాబాద్ లోని గాంధీభవన్లో నిర్వహించిన మంత్రుల ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు వివిధ సమస్యలపై వినతి పత్రాలు మంత్రికి అందజేశారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే అంశంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో చర్చించానని పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేలా చర్యలు చేపడుతామని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రతి బుధ, శుక్రవారం గాంధీభవన్లో మంత్రులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు తమ సమస్యలను చెప్పుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు కార్యకర్తలు, ప్రజల నుంచి విజ్ఞాపన పత్రాలు స్వీకరించారని వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. రాబోయే రోజుల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సహకారంతో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.

## దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- నవరాత్రి ఉత్సవాలకు 50 వేల విరాళం అందించిన కోడిగూటి శారదా ప్రవీణ్



**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ మండలం చల్లపల్లి ఇందిరానగర్ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద ప్రవీణ్ దంపతులు దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి 50 వేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ శారద దంపతులు మాట్లాడుతూ, దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు బాగా పండి రైతులు ఆనందంగా ఉండాలని వారు ఆ దుర్గామాతను ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ఆ సమస్యను పరిష్కరించే వరకు ఈ సర్పంచ్ దంపతులు ముందంజలో ఉంటారు. గతంలో కుల మతాలకు అతీతంగా సందర్భం ఏదైనా వారి వంతు ఆర్థిక సహాయాన్ని అందించి గ్రామ ప్రజల మెప్పును పొందారు. తమ సొంత నిధులతో గతంలో గ్రామ అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేశారు. ముఖ్యంగా ఉచితంగా అంబులెన్స్ ను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఉచిత సేవలు అందించడంలో ఆ దంపతుల తీరు ప్రత్యేకము. ఆ దుర్గామాత ఆశీస్సులతో ప్రవీణ్ శారద దంపతులు నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని గ్రామస్తులు కోరారు.

## యువతకు, ఔత్సాహిక ఫొటోగ్రాఫర్లకు ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల, అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** శాంతి భద్రతలు, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ రిలేటెడ్ అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువతక ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో సూచించారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే తీసిన (3) ఫోటోలు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో అందజేయాలన్నారు. ఈ షార్ట్ ఫిలిం 3 నిమిషాలు మించకూడదని, 10ఐ 8 సైజ్ ఫోటోలను,షార్ట్ ఫిలింను సిడిలో లేదా పెన్ డ్రైవ్ లో పూర్తి వివరాలతో అందచేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

## తాడిచెట్టుపై పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన బండి రమేష్ తండ్రి రాజీరు వృత్తి రీత్యా గీత కార్మికుడు రోజు లాగానే వృత్తిలో భాగంగా ఎడ్లపల్లి గ్రామంలో మంగళవారం రోజున సాయంత్రం తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి తాటి చెట్టు పై నుండి కింద పడగా స్థానికులు గమనించి వెంటనే జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. రమేష్ ను పరిశీలించి పరీక్షించిన వైద్యులు ఎడమకాలు విరిగిందని ఆపరేషన్ చేయాలని చెప్పారు. ఆర్థిక స్తోమత లేని రమేష్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి కాలుకు ఆపరేషన్ చేయించుకున్నాడు. రెక్క ఆడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ తాడిచెట్టు పై నుండి పడి గాయాలు కావడం పట్ల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరుపేరా నిరుపేద కుటుంబానికి చెందిన బండి రమేష్ ను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు పూదరి శ్రీనివాస్, చంద్రమౌళి, తదితరులు ప్రభుత్వాన్ని కోరారు.

## సుడిగాలి పర్యటనలతో బిజీ బిజీ

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్
- అందరికీ ముందుగా సద్దుల బతుకమ్మ విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన శేఖర్



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్) :** ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పెద్దపల్లి జిల్లా కాటారం, మంథని, కొయ్యూరు, సుల్తానాబాద్ జూలపల్లి తదితర గ్రామాలలోనూ, పట్టణాలలోనూ విస్తృతంగా పర్యటించారు.ప్రతీ చోట కూడా పట్టభద్రులు ఆయనకి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పలుచోట్ల యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ, ప్రతీ ఒక్క పట్టభద్రులు కూడా ఓటరు నమోదు చేసుకోవడం తమ కనీస బాధ్యత అని తెలిపారు.అంతేకాకుండా ఈ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నవంబర్ 6వ తేదీ లోపు వారు చేసుకోవడమే కాకుండా వారు మిత్రులు, కుటుంబ సభ్యులు, సహోద్యోగులు, శ్రేయోభిలాషులు అందరి చేత కూడా చేపించాలని చెప్పారు.ఎందుకంటే ఈ ఓటర్ నమోదు చేసుకున్న వారు మాత్రమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హతను పొందుతారు. కేవలం విద్యావంతులు అతి ముఖ్యంగా పట్టభద్రులు ఓటు వేసి గెలిపించి, పెద్దలకు సభకు పంపించేట టువంటి పదవి ఎమ్మెల్సీ కాబట్టి పట్టభద్రు లైనటువంటి వివేకవంతులు సరైనటువంటి నాయకుడిని ఎన్నుకొని పెద్దల సభకు పంపించినట్టయితే నిరుద్యోగ సమస్య, నిరుద్యోగ భృతి, అదేవిధంగా మెరుగైన ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక విద్యలో, అత్యున్నతమైన సదుపాయాలు, సౌకర్యాలు ఇలా ఒకటేమిటి అన్ని రంగాలలో కూడా అభివృద్ధి అనేది సాగుతుంది. ఎప్పుడైతే పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతులు అతిముఖ్యంగా విద్యారంగానికి సంబంధించినటువంటి వ్యక్తి గనక గెలిచి పెద్దల సభకు వెళ్ళినట్లయితే పట్టభద్రుల యొక్క సమస్యలను, నిరుద్యోగుల యొక్క బాధలను పూర్తిగా గుర్తు ఎరిగి ఉంటారు కాబట్టి వారు ఖచ్చితంగా వారికి తోడుగా అండగా నిలబడతారని గుర్తు చేశారు.ప్రతి ఒక్కరిని కూడా ఓటర్ నమోదు చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి (1) ప్రాధాన్యత ఓటు తనకే వేసి పెద్దల సభకు పంపించినట్లయితే వారికి ఉన్న ప్రతి ఒక్క సమస్యను తీర్చడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేశారు.పేరుపేరునా ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ అందరికీ దసరా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతీ చోట కూడా మేము సైతం శేఖర్ రావు తో అంటూ పట్టభద్రులు అందరూ కూడా తమ పూర్తి మద్దతును తెలిపారు .

## వ్యాన్ బోల్తా : డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



**జగిత్యాల, అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** మల్యాల మండలం కొండగట్టు శివారులో బుధవారం ఆయిల్ ప్యాకెట్ లోడ్ తో వెళ్తున్న వ్యాన్ బోల్తాపడింది.న్అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో ఆయిల్ లోడ్ వ్యాన్ డ్రైవర్ క్యాబిన్ లో చిక్కుకున్నాడు. విషయం తెలుసుకున్న మల్యాల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్యాబిన్ లో చిక్కుకున్న డ్రైవర్ ను బయటకు తీసేందుకు గ్యాస్ కట్టర్ సాయంతో డోర్ తొలగించి డ్రైవర్ ను బయటకు తీశారు. డ్రైవర్ కాలుకు తీవ్రగాయాలు కాగా, వెంటనే 108 వాహనంలో ఆస్పత్రికి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే కామారెడ్డి నుండి మంచిర్యాలకు వెళ్తుండగా కొండగట్టు శివారులో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మల్యాల ఎస్ఐ నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కార్పొరేటర్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన పోలీసులు



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్ ) :** కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ యాదగిరి సునీ ల్రావుపై మంగళవారం టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. 44వ డివిజన్ కా ర్పొరేటర్ మెండి శ్రీలతా చం ద్రశేఖర్ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు మేయర్ పై కేసు నమోదు చేశారు. తమడివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయిం చాలని మేయర్ను కలువగా, తనను కులం పేరుతో దూషిం చారని, అంతేకాకుండా ఎస్సీ వాడల్లో అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించా లని నిబంధన ఏమన్నా ఉందా? అని కించపరిచేలా మాట్లాడారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. 2023 ఆగస్టు 10న, 2024 ఫిబ్రవరి 19న సదరు కార్పొరే టర్ శ్రీలతా చంద్రశేఖర్ తమ డివిజన్లో లో పలు అభి వృద్ధి పనులకు నిధులను కేటాయించాలని మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆయన్ను కలిసి విన్నవిం చారు. నిధుల కేటాయింపు చేయకపోగా, దళిత మహిళ అని కూడా చూడకుండా కులం పేరుతో దూషించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనితో కార్పొరేటర్ దంపతులు కోర్టుకు వెళ్లడం తో కోర్టు ఆదేశాల మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ విజయ్ కుమార్ తెలిపారు.

## దుద్దెనపల్లిలో తమ్ముడిని హత్య చేసిన అన్న



**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో అర్ధరాత్రి నిద్రిస్తున్న తమ్ముని్న అతి దారుణముగా అన్న హత్య చేయడం సంచలనం సృష్టించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దుద్దెనపల్లి గ్రామానికి చెందిన కుందేళ్ళ చంద్రు (24) అనే యువకుడు కొలుపు కొలిచే (దుబ్బుల పని) పని చేస్తూ జీవించేవాడు. అతని అన్న కుందేళ్ళ కుమారస్వామి తల్లిదం డ్రులతో కలిసి ఉండేవాడు. అన్నకు తమ్ముడు పై లేనిపోని అనుమానాలు కలిగి అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా ఇనుపరాడ్ తో తమ్ముడు చంద్రుని అన్న కుమారస్వామి తలపై కొట్టి హత్య చేసినట్లు తెలిపారు. చంద్రు హత్యకు ఆస్తి తగాదాలే కారణమని కొందరు భావిస్తుండగా, చంద్రు అక్రమ సంబంధమే కారణమని మరికొందరు భావిస్తున్నారు. ఏదిఏమైనా పోలీసులు సమగ్ర విచారణ జరిపితే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. కాగా తమ్ముడిని అన్న హత్య చేసిన ఘటనతో దుద్దెనపల్లి గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్‌కు పరామర్శ



**కరీంనగర్, అక్టోబర్ 9(నినాదం న్యూస్ ) :** కొండపూర్ రంగారెడ్డి జిల్లా లో నల్లాంధ పురుషోత్తం రెడ్డి మరణించగా కుటుంబ సభ్యులైన కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి, ఎంఎల్ఏ ఉత్తమ్ పద్మావతిరెడ్డి మామ పూరషోత్తం రెడ్డి మరణించగా వారిని కలసి పరామర్శించి నివాళులు అర్పించిన జిల్లా మైనార్టీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్, ఎస్ కే అక్బర్ ఆలీ, సయ్యద్ ఖమ్రుద్దీన్, లేయిఖ్ ఖాద్రీ,ఎండీ ఖాజా ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సీఎం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్



**నినాదం న్యూస్ కోరుట్ల:(అక్టోబర్ 8) :** దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టు ఆగస్టు ఫస్ట్ న ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీ లో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని బుధవారం ఇవ్వనున్న డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీ లకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని వర్గీకరణ చేశాకే ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల న్యాయ బద్ధమైన పోరాటంలో విఘాతం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని వర్గీకరణపై వేసిన అనేక రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసిందని ఇది మాల, మాదిగల పంచాయతీ ఏ మాత్రం కాదని ఎస్సీల లోని 59 కులాల సమాంతర ఫలాల పంపిణీ పోరాటం అని పేట భాస్కర్ అన్నారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్లో బహుజన పితామహుడు మాన్య కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, సీనియర్ నాయకులు మారంపెల్లి నర్సయ్య, బొల్లే గంగాధర్, తాళ్లపెల్లి రాజగంగారాం, చిట్యాల మధు, వొటారికారి సాయన్న, రాజేందర్, బైరి రవిదాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కై భారీ ర్యాలీ



**కోరుట్ల, అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటేశ్వర ఆలయం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సంఘీభావం తెలిపారు. హైందవ సాంప్రదాయాలు, హిందూ దేవాలయాలను కాపాడడానికి ప్రభుత్వం వెంటనే సనాతన ధర్మ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని సద్గురు మహాదేవ స్వామి కోరుట్ల సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. లౌకికవాదం పేరుతో ప్రభుత్వాలు దేశంలోని దేవాలయాలలోని హుండీ డబ్బులను వేరే మతస్తుల అభివృద్ధికి ఉపయోగిస్తూ సనాతన ధర్మం పట్ల వివక్ష చూపిస్తున్నారని, సనాతన ధర్మ రక్షణకు మాత్రమే ఉపయోగించాలని, దీని కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వాములు సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర ఆశ్రమం అధిపతులు జగదీశ్వర నందగిరి స్వామి, మహదేవ ధర్మ పీఠం గుడిమెట్ స్వామి సద్గురు మహాదేవ్, సత్యానంద మహర్షి, మంచాల జగన్, రుద్ర శ్రీనివాస్, కొత్త సురేష్, ఇందూరి సత్యం, అరాచమదుగు శ్రీనివాసరావు, బెజ్జంకి శ్రీనివాసరావు, సిరిపురం లక్ష్మీనారాయణ, బింగి వెంకటేష్, సిరిమల ధనుంజయ్, రాఘవులు, రాధారపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు

- నియోజకవర్గ ఇన్‌చార్జ్ వొడితల ప్రణవ్
- మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలు
- ఉత్సాహంగా ఆడి పాడిన మహిళా కాంగ్రెస్ నేతలు
- మహిళలకు వాయినం ఇచ్చిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సుశీల



**జమ్మికుంట, అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** హుజరాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ ముఖ్యంగా మహిళా సోదర సోదరీమణులకు సద్దుల బతుకమ్మ శు భాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్. ప్రణవ్ ఆదేశాల మేరకు బుధవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బతుకమ్మ సంబరాలు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని మహిళా కాంగ్రెస్ నేతలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో ఆనందంగా ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణ సాంప్రదాయానికి సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో ఇష్టంగా తొమ్మిది రోజులపాటు నిర్వహించుకుంటారని అలాంటి బతుకమ్మ పండుగను ప్రణవ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని పలువురు మహిళా నాయకులు తెలిపారు. ఏడాదికి ఒక్కసారి వచ్చే ఈ పూల జాతరకు కాంగ్రెస్ మహిళలు పెద్దఎత్తున వచ్చి పాల్గొని ఆడి,పాడారు. ఆద్యంతం వైభవంగా జరిగిన ఈ బతుకమ్మ సంబరాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సంబరంలో పాల్గొన్న మహిళలకు బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఆలేటి సుశీల గాజులు, పూలు,పండ్లు పంపిణీ చేశారు.మహిళల కొలాటాలతో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పండుగ శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో హుజూరాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత జమ్మికుంట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొడం రజిత, మహిళా విభాగం నాయకురాల్లు కడారి తిరుమల, మల్లీశ్వరి, మంద మంజుల, పుల్ల రాధ, చిదిరాల సునిత, సొల్లు సునిత, యండి కరీమా, తోటస్వప్న, రజిత స్వరూప, రిబ్కా, హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సొల్లు బాబు, సోషల్ మీడియా ఇన్చార్జి మిడిదొడ్డి రాజు, ఉప్పరి శ్రీనివాస్, పటేల్ తాళ్ళపెల్లి రమేష్, ఎర్ర రవీందర్, గంట కిరణ్ రెడ్డి, యండి షాధిక్, యండి రియాజ్, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి మండపాల్లో ఎమ్మెల్సీ పూజలు



**జగిత్యాల, అక్టోబర్ 9 (నినాదం న్యూస్):** భక్తుల కొంగుబంగారంగా కోరిన కోరికలు తీర్చే ఇలవేలుపు దైవం అమ్మ..అని..అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అమ్మవారు అందరిని చల్లంగా చూడాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో భాగంగా పలు మండపాలను దర్శించుకొని దుర్గామాతకు పూజలు చేశారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని శ్రీ దుర్గాదేవి మండపంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. వారి వెంట మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు యూత్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# ఒళ్లు గుల్ల చేసే కీళ్ల నొప్పులు



**ఈ మధ్య కాలంలో కీళ్ల నొప్పులు అనే పదం చాలా మంది నోట సాధారణంగా వింటున్నాం. అదే ఓ పది పదిహేనేండ్ల కిందటైతే కేవలం 60 ఏండ్లు దాటినవారిలో మాత్రమే ఈ సమస్య కనిపించేది. కానీ అభివృద్ధికి, పెరుగుతున్న పరిజ్ఞానానికి సమాంతరంగా మనుషుల్లో అనారోగ్య సమస్యలు కూడా అధికమవుతున్నాయి. ఈ క్రమంలో ఒకప్పుడు వయసు పైబడినవారిలో కనిపించే కీళ్ల నొప్పుల సమస్య (ఆర్థరైటిస్) ఇప్పుడు 20- 40 ఏండ్లవారిలోనూ చూస్తున్నాం.**
**అయితే, నిజానికి ఆర్థరైటిస్‌కు వయసుతో సంబంధం లేదు. ఏ వయసువారి కైనా వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీన్ని దీర్ఘకాలిక వ్యాధిగా చెప్పవచ్చు. అలానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అంటూ లేదు. కానీ, సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు.**

**ఒకప్పుడు ఆర్థరైటిస్‌కు చికిత్స అంతగా అందుబాటులో లేదు. అయితే, దశాబ్ద కాలం నుంచి ఆర్థరైటిస్ సమస్యలకు ప్రత్యేక చికిత్స అందుబాటులోకి వచ్చింది. ఇక మనలో చాలామందికి కీళ్లనొప్పులను చాలా తేలిగ్గా తీసుకుంటారు. సమస్యపై అవగాహన లేక తీవ్ర అనారోగ్యాలకు గురవుతారు. అందుకని కీళ్లనొప్పుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది అక్టోబర్ 12న ప్రపంచవ్యాప్తంగా 'వరల్డ్ ఆర్థరైటిస్ డే'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ నేపథ్యంలో కీళ్లనొప్పులు ఎందుకు వస్తాయి, వాటి వల్ల కలిగే అనర్థాలేంటి, వ్యాధి లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, అందుబాటులో ఉన్న చికిత్స విధానాలు తదితర అంశాలను గురించి తెలుసుకుందాం.**

### ఆర్థరైటిస్ అంటే...

కీళ్లకు సంబంధించిన వ్యాధులను ఆర్థరైటిస్ డిసీజెస్ అంటారు. వీటిలో చాలా రకాలు ఉంటాయి. కానీ ప్రధానంగా మూడు రకాలు సెప్టిక్ ఆర్థరైటిస్, ఆస్టియో ఆర్థరైటిస్, ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ ఎక్కువమందిలో కనిపిస్తుంటాయి. ఇక ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అనేది ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా కనిపించే సమస్యగా చెప్పవచ్చు.

### సెప్టిక్ ఆర్థరైటిస్....

ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే ఆర్థరైటిస్‌ను సెప్టిక్ ఆర్థరైటిస్ అంటారు. కీళ్లలో ఇన్ఫెక్షన్స్ వచ్చినప్పుడు లేదా శరీరంలో వచ్చిన ఇన్ఫెక్షన్స్ కీళ్లకు వ్యాప్తి చెందినప్పుడు సెప్టిక్ ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలుంటాయి. దీనివల్ల తీవ్రమైన కీళ్లనొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### ఆస్టియో ఆర్థరైటిస్...

వయసు రీత్యా వచ్చే కీళ్లనొప్పులను ఆస్టియో ఆర్థరైటిస్ అంటారు. ఈ సమస్య కీళ్ల అరుగుదల వల్ల తలెత్తుతుంది. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ఎముకలు, కీళ్లు అరుగుదలకు గురవుతాయి. ఈ విధంగా కీళ్లలో అరుగుదల ఏర్పడినప్పుడు మోకాళ్ల నొప్పులు, తుంటినొప్పి, నడుం నొప్పి వంటివి బాధిస్తాయి.

### ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్...

కీళ్లలో వాపు వల్ల వచ్చే నొప్పులను ఇన్‌ఫ్లమేటరీ ఆర్థరైటిస్ అంటారు. ఇది స్త్రీ, పురుషులు ఇద్దరిలో వచ్చినప్పటికీ పురుషుల కంటే స్త్రీలలో ఎక్కువగా కనిపిస్తుంది. అంతేకాకుండా ప్రస్తుతం వెలుగు చూస్తున్న ఆర్థరైటిస్ సమస్యల్లో ఇది సర్వ సాధారణం. ప్రతి 100 మందిలో కనీసం ఒకరు ఈ వ్యాధికి గురవుతున్నారు.

### ఎందుకు వస్తాయి?...

ఆటో ఇమ్యూన్ కండిషన్ వల్ల కీళ్ల వ్యాధులు వస్తాయి. అంటే శరీరంలో వ్యాధి నిరోధక శక్తికి సంబంధించిన కణాలు వ్యాధి కారకాలపై దాడిచేయడంతోపాటు మన శరీరంపై కూడా దాడి చేస్తాయి. ఎప్పుడైతే శరీరంలో ఆటో ఇమ్యూన్ కండిషన్ ఏర్పడుతుందో అప్పుడు వివిధ రకాల కీళ్ల వ్యాధులు తలెత్తుతాయి. ఇవి బయటి కారణాల వల్ల వచ్చిన వ్యాధులు కాదు. మన శరీరంలోనే పుట్టిన రుగ్మతలు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ప్రధానంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది సర్వసాధారణం గా వస్తుంది. ఆటో ఇమ్యూన్ కండిషన్‌లో ఇది కనిపిస్తుంది. ఇది కాకుండా లూపస్, స్క్లిరోడెర్మా, మయోసైటిస్, యాంకిలోజింగ్ స్పాండిలైటిస్ కూడా ఆటో ఇమ్యూన్ వ్యాధులే. వీటి కారణంగా కూడా కీళ్లనొప్పులు రావచ్చు. కీళ్లనొప్పులు ఉన్నవారిలో ఈ కండిషన్స్ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### నిర్లక్ష్యం వద్దు...

కీళ్లనొప్పులను నిర్లక్ష్యం చేయకూడదు. వాటిని పట్టించుకోకపోతే సమస్య ప్రధాన అవయవాలపైనా ప్రభావం చూపవచ్చు. ముఖ్యంగా ఆర్థరైటిస్‌ను నిర్లక్ష్యం చేస్తే కొందరిలో చర్మవ్యాధులు, రక్తకణాలు తగ్గిపోవడం జరుగుతుంది. మరికొందరిలో కిడ్నీలు దెబ్బతినే అవకాశాలు ఉంటాయి. నరాల సమస్యలు కూడా తలెత్తవచ్చు. గుండె సమస్యలు, ఊపిరితిత్తుల సమస్యలు ఏర్పడే అవకాశం లేకపోలేదు. పురుషుల్లో అయితే యాంకిలోజింగ్ స్పాండిలైటిస్ సమస్య ఉత్పన్నమవుతుంది. హెచ్ఎల్ఏ బి-27 జీన్ వల్ల పురుషుల్లో దీని రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకని కీళ్లనొప్పులు బాధిస్తున్నప్పుడు ప్రత్యేక చికిత్స విధానాలు తెలిసిన రుమటాలజిస్టును సంప్రదించడం ఉత్తమం.

### గర్భిణులు జాగ్రత్త!...

గర్భధారణ సమయంలో ఆర్థరైటిస్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అందుకని గర్భిణులు అప్రమత్తంగా ఉండాలి. ఆర్థరైటిస్ ఉన్న స్త్రీలు గర్భం దాల్చితే సమస్య పెరిగే అవకాశాలు ఉంటాయి. లేదా ప్రసవం తర్వాత కూడా ఆర్థరైటిస్ రావచ్చు. ఒకవేళ గర్భధారణకు ముందే వ్యాధి ఉంటే, వైద్యుల పర్యవేక్షణలో వ్యాధిని నియంత్రణలో ఉంచిన తర్వాత గర్భధారణకు వెళ్లడం ఉత్తమం. అంతేకాకుండా సురక్షిత ప్రసవం కోసం మందులు మార్పించుకోవాలి.

### నిర్ధారణ పరీక్షలు...

కుటుంబ నేపథ్యం ఉంటే ఆర్థరైటిస్‌కు 5 శాతం ముప్పు ఎక్కువగా ఉంటుంది. అంటే కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా ఆర్థరైటిస్ సమస్య ఉండి ఉంటే వారికి ఈ సమస్యలు వచ్చే అవకాశాలు సాధారణ రోగుల కంటే ఎక్కువగా ఉంటాయి. కొన్ని రకాల మందుల వల్ల కూడా గౌట్ ఆర్థరైటిస్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ఆర్థరైటిస్‌ను నిర్ధారించడానికి ముందుగా రోగి లక్షణాలు, ఆరోగ్య చరిత్రను పరిశీలించిన తర్వాత రుమటాయిడ్ ఫ్యాక్టర్, యాంటి సీసీపీ, యాంటి న్యూక్లియర్ యాంటిబాడీ (ఏఎన్ఏ) తదితర పరీక్షలు జరిపి వ్యాధిని నిర్ధారిస్తారు.

### వైద్యుల పర్యవేక్షణలో.....

ఆర్థరైటిస్ వ్యాధులకు పూర్తిస్థాయి చికిత్స లేదు. ప్రారంభ దశలో గుర్తిస్తే వ్యాధిని నియంత్రణలో ఉంచవచ్చు. జీవనశైలి, ఆహార నియమాలు, రోజువారీ వ్యాయామం, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండటం, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ తదితర నియమాలు పాటించాలి. ప్రస్తుతం బయలాజిక్స్ అనే ఇంజెక్షన్స్ అందుబాటులో ఉన్నాయి. సకాలంలో సరైన పద్ధతిలో మందులు వాడాలి. వైద్యుల పర్యవేక్షణలో మాత్రమే మందులు తీసుకోవాలి. రుమటాయిడ్ వ్యాధుల్లో ఎక్కువగా స్టిరాయిడ్స్, ఇమ్యునో సప్రెసెంట్స్ వాడుతారు. ఎక్కువగా మెథోట్రెక్సేట్, ఎజాథయోప్రిన్, సల్ఫాసాలజిన్, మైకోఫినోలేట్ తదితర ఇమ్యునో సప్రెసెంట్స్ వినియోగించడం జరుగుతుంది. అయితే ఈ మందులను అనుభవజ్ఞులైన రుమటాలజీ వైద్యులు పర్యవేక్షణలో సరైన పద్ధతిలో వినియోగిస్తే ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు.



# అవని

## రోజూ పెరుగు ఆరోగ్యం మెరుగు



మన రోజువారీ ఆహారంలో అనాదిగా వాడుకలో ఉన్న పాల ఉత్పత్తి పెరుగు. ఇంట్లో తోడుపెట్టుకుని తయారు చేసుకున్న పెరుగుతో శరీరానికి ఒనగూరే ప్రయోజనాలు ఎన్నో. అంతేకాదు, చర్మం, వెంట్రుకల ఆరోగ్యానికి పెరుగు గొప్ప ఉపకారి. పెరుగు రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. ఎముకలు, దంతాలను పటిష్ఠం చేస్తుంది. శరీర బరువు సమతూకంలో ఉండటానికి రోజువారీ ఆహారంలో పెరుగును భాగం చేసుకుంటే మంచిది. పాల నుంచి వచ్చే ఉప ఉత్పత్తి పెరుగు. కాబట్టి, ఇందులో కాల్షియం, విటమిన్ బి-2, విటమిన్ బి-12, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఎన్నో అత్యవసరమైన పోషకాలు ఉంటాయి. పైగా పాలకంటే కూడా సులువుగా అరిగిపోతుంది. సజీవ బ్యాక్టీరియా సమృద్ధంగా ఉండే పెరుగు గొప్ప ప్రొబయోటిక్ ఆహారం. ఇది మంచి బ్యాక్టీరియా కావడంతో పేగుల పనితీరు మెరుగుపడటానికి, మంటగా ఉన్న జీర్ణవ్యవస్థ చల్లబడటానికి, గడబిడగా ఉన్న కడుపును శాంతపరచడానికి ఎంతో ఉపకరిస్తుంది. పెరుగులో ఉండే సజీవ బ్యాక్టీరియా వ్యాధికారక క్రిములతో పోరాడుతుంది. అలా పొట్ట ఆరోగ్యానికి హామీగా ఉంటుంది. పెరుగు చర్మంపై మాయిశ్చరైజింగ్ ప్రభావాన్ని చూపిస్తుంది. పొడిబారిన చర్మానికి సహజసిద్ధంగా తేమనిస్తుంది. పొటాషియం, మెగ్నీషియం లాంటి పోషకాలు సహా పెరుగులో ఉండే ప్రత్యేకమైన ప్రొటీన్లు అధిక రక్తపోటును తగ్గించడంలో సాయపడతాయి. గుండె ఆరోగ్యానికి భరోసాను ఇస్తాయి. శరీర బరువును తగ్గించుకునేందుకు పెరుగు రెండు విధాలుగా ఉపకరిస్తుంది. ఒకటి, రక్తంలో పేరుకుపోయిన కార్టిసోల్ స్థాయిని తగ్గిస్తుంది. మన శరీరంలో పొట్ట, గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోయేలా చేసే హార్మోన్ కార్టిసోల్. రెండోది, మనకు జంక్ ఫుడ్ అంటే ఉవ్విళ్లూరడాన్ని తగ్గిస్తుంది. అలా మన డైట్‌పై దృష్టి సారించేలా చేస్తుంది. పెరుగులో కాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన దంతాలు, ఎముకలు దృఢంగా ఉండటానికి దోహదపడతాయి. పెరుగులో లాక్టిక్ ఆమ్లం ఉంటుంది. ఇది ఫంగస్‌కు వ్యతిరేకంగా పనిచేస్తుంది. కాబట్టి, పెరుగును హెన్నాతో కలిపి మాడుకు పట్టిస్తే చుండ్రును అరికట్టవచ్చు. అంతేకాదు పెరుగు హెయిర్ కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది. విటమిన్లు, ఖనిజ లవణాలు పెరుగులో పుష్కలం. అలా ఇది మనకు తేలిగ్గా దొరికే మంచి శక్తి వనరు. పైగా యాంటి ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోజువారీ పనిభారం నుంచి త్వరగా తేరుకునేందుకు ఉపకరిస్తుంది. తాజా పండ్లు, లేదంటే అవిసె గింజలు, పొద్దుతిరుగుడు గింజలను కలిపిన ఒక కప్పు పెరుగు మనకు మరింత ఫైబర్, ఇతర పోషకాలను అందిస్తుంది. పండ్లు, తరిగిన ఉల్లిపాయలు, టమాటాలు, స్మూతీలలో కలపడం, కూరలకు మంచి రంగు వచ్చేలా చేయడానికి, రోజువారీ ఉపాహారాన్ని సంపూర్ణం చేసుకోవడానికి పెరుగు మంచి ఆహార పదార్థం.

## నవరత్న కుర్మా

**కావాల్సిన పదార్థాలు:** సొరకాయ ముక్కలు: ఒక కప్పు, ఆలుగడ్డ ముక్కలు (ఉడికించినవి): ఒక కప్పు టమాటా ముక్కలు: ఒక కప్పు, దోసకాయ, పన్నీర్ ముక్కలు: అర కప్పు చొప్పున, క్యాప్సికం ముక్కలు, స్వీట్‌కార్న్: పావు కప్పు చొప్పున క్యారెట్ తురుము: పావు కప్పు, కాబూల్ శనగలు(ఉడికించినవి): పావు కప్పు, ఉల్లిపాయ ముక్కలు: పావు కప్పు నూనె: నాలుగు టేబుల్ స్పూన్లు, పచ్చి శనగపప్పు, ఆవాలు,జీలకర్ర, మినపప్పు: కొద్దిగా, జీడి పప్పులు: 10 పసుపు, ఇంగువ: చిటికెడు చొప్పున,ఎండుమిర్చి: రెండు,కొత్తిమీర: కొద్దిగా కరివేపాకు: రెండు రెమ్మలు గరంమసాలా: చిటికెడు, కారం, ఉప్పు: తగినంత

**తయారు చేసే విధానం....** ఓ పాత్రలో నూనె పోసి కాగిన తర్వాత ఎండుమిర్చి, ఉల్లిపాయలు, జీలకర్ర, ఆవాలు, పప్పులు, జీడిపప్పు, కరివేపాకు, ఇంగువ వేసి వేయించాలి. వేగిన తర్వాత సొరకాయ ముక్కల్ని వేయాలి. ఈ ముక్కలు కూడా కాస్త వేగిన తర్వాత ఆలుగడ్డ ముక్కలతోపాటు మిగతా కూరగాయల ముక్కలన్నీ వేయాలి. ఇవన్నీ వేగిన తర్వాత ఒక కప్పు నీళ్లు పోసి ఉడికించాలి. కూర కాస్త దగ్గరకి అవుతున్నప్పుడు ఉప్పు, కారం, గరం మసాలా, పసుపు, కొత్తిమీర వేసి బాగా కలిపి ఓ ఐదు నిమిషాల తర్వాత దించేయాలి. అంతే ఘుమఘుమలాడే నవరత్న కుర్మా రెడీ. ఇది చపాతీల్లోకి చాలా బాగుంటుంది. అన్నంలోకీ కలుపుకోవచ్చు.

# మార్కెట్

## యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్

### యూపీఐ లైట్ లిమిట్ భారీగా పెంపు..!




యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ శుభవార్త చెప్పింది. లావాదేవీల పరిమితిని రూ.5వేల నుంచి రూ.10వేలకు, యూపీఐ వాలెట్ లిమిట్‌ను రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. ఎంపీసీ సమావేశం అనంతరం శక్తికాంత దాస్ మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులను పెంచడం, చిన్న లావా దేవీలపై యూపీఐ లైట్‌ని ఉపయోగించే వారికి సౌకర్యాలను విస్తరించడమే పరిమితి పెంచడానికి ప్రధాన లక్ష్యమన్నారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని మార్కెట్ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. కోటక్ సెక్యూరిటీస్ ప్రకారం.. వినియోగదారులకు కోసం ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని.. యూజర్లు స్వాగతించాలన్నారు. డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాన్ని పెంచడం, చిన్న లావాదేవీల కోసం యూపీఐ లైట్ వాలెట్‌ని ఉపయోగించే లైట్ వాలెట్‌ను ఉపయోగించే వారికి మరింత సౌకర్యాన్ని అందించడం ప్రధాన లక్ష్యం. ఇది డిజిటల్ లావాదేవీల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొంది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.2వేల నుంచి రూ.5 వేలకు పెంచడంతో చిన్నపాటి విలువైన లావాదేవీలు సులభతరం కానున్నాయి. యూపీఐ లైట్ అకౌంట్‌లో యాడ్ చేసుకోవచ్చు. ప్రతి లావాదేవీకి బ్యాంక్ సర్వర్ నుంచి యాక్సెస్ లేకుండానే చెల్లింపులు చేసేలా సులభతరం కానున్నది. రోజువారీ చెల్లింపులను సులభతరం చేయనున్నది. లావాదేవీల కోసం నాలుగు పద్ధతులను అందించనున్నది. యూపీఐ 123పే అనేది ఏకీకృత చెల్లింపుల ఇంటర్‌ఫేస్‌ను సురక్షితమైన పద్ధతిలో ఉపయోగిస్తుంటారు. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపుల వ్యవస్థ. యూపీఐ123 ద్వారా, ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్స్, ఫీచర్ ఫోన్‌లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సౌండ్ ఆధారిత సిస్టమ్‌కి కాల్ చేయడం ద్వారా లావాదేవీలు జరిపే సదుపాయం ఉన్నది. ప్రస్తుతం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. యూపీఐ లైట్ ఎం-పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే యూపీఐ పేమెంట్స్ చేసేందుకు యూపీఐ లైట్ సేవలు ఉపయోగపడనున్నాయి.

## పండుగల వేళ ధరల కుతకుత

### ఆర్‌బీఐ నిర్ణయంతో తగ్గని ఈఎంఐల భారం..!



ద్రవ్యోల్బణం పెరుగుతూ వస్తున్నది. ఓ వైపు దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరో వైపు రిజర్వ్ బ్యాంక్ సైతం వరుసగా పదోసారి రెపోరేటును యథావిధిగా కొనసాగిస్తు న్నట్లు స్పష్టం చేసింది. దీంతో పెరిగిన గృహ రుణాల రేట్లను ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం, దేశీయ ద్రవ్యో ల్బణం రేట్లను దృష్టిలో పెట్టుకొని రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తీసుకున్నట్లుగా అంచనా వేస్తున్నా రు. ప్రస్తుతం కూరగాయలు, పప్పులు, నూనెలు, మసాలాల వరకు అన్నింటి ధర భారీగానే పలుకుతున్నాయి. టమాటా రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.120 వరకు విక్రయిస్తున్నారు. బంగాళదుంప దిగుబడి మార్కెట్‌లకు చేరుతున్నా ధర మాత్రం తగ్గడం లేదు. కిలో ఆలుగడ్డలు రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతున్నది. పప్పుల ధరలు కిలోకు రూ.160 నుంచి రూ.180 వరకు ఉన్నది. కిలో పిండి రూ.35 నుంచి రూ.40 వరకు పెరిగింది. దీంతో వంటిల్లుపై భారీగా ప్రభావం పడుతున్నది. జనం సంపాదనలో అధిక భాగం తినేందుకే ఖర్చు చేయాల్సి వస్తున్నది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం అరికట్టేందుకు ఫిబ్రవరి 2023లో రిజర్వ్ బ్యాంక్ రెపోరేటును 6.50శా తానికి పెంచింది. అప్పటి నుంచి రుణాలపై వడ్డీ భారం పెరిగింది. ప్రతినెలా రూ.2వేల నుంచి రూ.10వేల వరకు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైంది. గృహ రుణాలు జారీ చేసే బ్యాంకులు సైతం ఈఎంఐని పెంచాయి. అదే రేటుతో 20 సంవత్సరాలు ఉన్న ఈఎంఐని 25 నుంచి 27 సంవత్సరాలకు పెంచాయి. దీంతో రెపోరేటు కారణంగా రుణ గ్రహీతలు పెద్ద ఎత్తున బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించడానికే సంపాదన సరిపోతున్నది. రిజర్వ్ బ్యాంక్ రెపోరేట్లను తగ్గిస్తేనే బ్యాంకులు వడ్డీరేట్ల నుంచి జనానికి ఉపశమనం కలిగే అవకాశం ఉన్నది. ఇజ్రాయెల్ - ఇరాన్ సంక్షోభం దృష్ట్యా ద్రవ్యోల్బణం సైతం తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం అదుపులో ఉంచేందుకు ఆర్‌బీఐ రెపోరేటును ఎక్కువగా ఉండేలా చూసుకుంటుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ నిర్ణయంతో సాధారణ ప్రజలే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది.

## ఆర్‌బీఐ ఎంపీసీ ఎఫెక్ట్ : నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. దాదాపు ఆరు రోజుల తర్వాత నిన్న లాభాల్లో ముగిసిన మార్కెట్లు తాజాగా అమ్మకాలతో ఒత్తిడికి గురైంది. మూడురోజుల ఎంపీసీ సమావేశం అనంతరం రిజర్వ్ బ్యాంక్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లుగా ప్రకటించారు. ఆ తర్వాత మార్కెట్లు అమ్మకాలతో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,954.58 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో మొదలైంది. మధ్యాహ్నం వరకు అదే ఊపును కొనసాగించాయి. ఆర్‌బీఐ ప్రకటన అనంతరం మార్కెట్‌లో అమ్మకాలు కనిపించాయి. ఇంట్రాడేలో 82,319.21 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 81,342.89 పాయింట్లకు చేరుకున్నది. చివరకు 167.71 పాయింట్లు నష్టంతో 81,467.10 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 31.20 పాయింట్లు పతనమై.. 24,981.95 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,580 షేర్లు పెరగ్గా.. మరరో 1,201 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో ఐటీసీ, నెస్లే, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఓఎన్‌జీసీ, హెచ్‌యూఎల్ టాప్ లూజర్స్ నిలిచాయి. ట్రెంట్, సిప్లా, టాటా మోటార్స్, ఎస్‌బీఐ, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి ఒకశాతానికిపైగా వృద్ధిని నమోదు చేశాయి. ఎఫ్ఎంసీజీ 1.3శాతం పడిపోగా.. ఆయిల్, గ్యాస్ 0.6శాతం తగ్గాయి. ఫార్మా, పవర్, రియల్టీ సూచీలు ఒకటి నుంచి 2శాతం వరకు పెరిగాయి.

## క్లౌండ్ అండ్ జనరేటివ్ ఏఐ...

### మైక్రోసాఫ్ట్‌తో ఇన్ఫీ పార్టనర్‌షిప్ విస్తరణ..!




ఎగ్లోబల్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో భాగస్వామ్యం విస్తరిస్తున్నట్లు దేశీయ ఐటీ జెయింట్ ఇన్ఫోసిస్ బుధవారం ప్రకటించింది. జనరేటివ్ ఏఐ, మైక్రోసాఫ్ట్ క్లౌడ్ ప్లాట్ ఫామ్ అజూర్‌ల్లో గ్లోబల్ కస్టమర్ల దత్తత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మైక్రోసాఫ్ట్ ఎంటర్ ప్రైజెస్ కస్టమర్లకు క్లౌడ్, ఏఐ వర్క్ లోడ్స్‌లో వ్యూహాత్మ సరఫరాదారుగా మద్దతునిస్తామని ఇన్ఫోసిస్ వెల్లడించింది. ఖర్చు తగ్గించడంతోపాటు చురుకుదనం, కొలమా నంలో క్లయింట్లకు సాయం అందించడానికి మైక్రోసాఫ్ట్ జనరేటివ్ ఏఐ సూట్‌ను తన సొల్యూషన్ ఐపీ పోర్ట్ ఫోలియోలో జత చేస్తున్నట్లు తెలి పింది. పరిశ్రమల పరివర్తన, వ్యాపార లావాదేవీల విస్తరణ, ఉద్యోగుల అనుభవం పెంపొందించడంతోపాటు కస్టమర్లకు నూతన విలువతో కూడిన సేవలు అందించడానికి ఇన్ఫోసిస్‌తో సహకారం కొనసాగిస్తున్నాం అని మైక్రోసాఫ్ట్ చీఫ్ పార్టనర్ ఆఫీసర్ నికోలే డెజెన్ చెప్పారు. ఇన్నోవేటివ్ సొల్యూషన్స్ డెలివరీ కోసం జనరేటివ్ ఏఐ శక్తి సామర్థ్యాలను వినియోగిస్తాం అని తెలిపారు. ఇన్ఫోసిస్ టోపాజ్, ఇన్ఫోసిస్ కోబాల్ట్, ఇన్ఫోసిస్ ఆస్టర్ వంటి సొల్యూసన్స్ తో మైక్రోసాఫ్ట్ జనరేటివ్ ఏఐ ఆఫరింగ్స్ ఇంటిగ్రేట్ చేస్తున్నారు. ఫైనాన్స్, హెల్త్ కేర్, సప్లయ్ చైన్, టెలీ కమ్యూనికేషన్స్ తదితర కీలక రంగాల కస్టమర్ల ఖర్చు తగ్గించడమే ప్రధానంగా ముందుకు సాగుతామని ఇన్ఫోసిస్, మైక్రోసాఫ్ట్ తెలిపాయి. గిట్ హబ్ కో-పైలట్ లీడింగ్ యూజర్‌గా ఇన్ఫోసిస్‌కు గుర్తింపు ఉంటుం ది. ఈ టూల్ ద్వారా 70 లక్షల లైన్స్ ఆఫ్ కోడ్ 18 వేల మంది డెవలపర్లు జనరేట్ చేస్తున్నారు.

## రూ.78 వేల దిగువకు బంగారం..

### రూ.2800 తగ్గిన వెండి ధర..



దేశీయ బులియన్ మార్కెట్లో వరుసగా రెండో రోజు బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం ధర (24 క్యారట్స్) రూ.600 పతనమై రూ.77,700లకు పరిమితమైంది. మంగళవారం తులం బంగారం ధర రూ.78,300 వద్ద స్థిర పడింది. ఇదిలా ఉంటే కిలో వెండి ధర రూ. 2,800 క్షీణించి రూ.91,200లకు చేరుకున్నది.బుధవారం తులం (99.5 శాతం స్వచ్ఛత) బంగారం ధర రూ.600 తగ్గి 75,190లకు చేరుకున్నది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తులం బంగారం డిసెంబర్ డెలివరీ ధర రూ.29 తగ్గి, రూ.75,190 వద్ద నిలిచింది. కిలో వెండి డిసెంబర్ డెలివరీ ధర రూ.754 తగ్గి రూ.89,483 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లో కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో ఔన్స్ బంగారం ధర 2634.50 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర రూ.20.83 డాలర్ల వద్ద నిలిచింది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య దాడులు పెరుగుతున్న నేపథ్యంలో హిజ్‌బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం కోసం పిలుపునిచ్చింది. దీంతో బంగారం, వెండి ధరలు తగ్గి ఉంటాయని భావిస్తున్నారు.

# నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయం ప్రారంభం





• **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 09 నినాదం న్యూస్ :** ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎ.సి.పి. ప్రకాష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రజలకు మరింత సౌకర్యవంతంగా అన్ని ఏర్పాట్లతో నూతన రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తహశిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో అక్షరాభ్యాసాలు



**బెల్లంపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో బెల్లంపల్లి ఆర్యవైశ్య,యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు 7వ రోజుకు చేరుకున్నాయి.దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ వాసవి పంచాయతన క్షేత్రంలో అమ్మవారు బుధవారం భక్తులకు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అలంకారంలో దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వాహకులు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు భక్తులు తమ పిల్లలతో అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య,యువజన సంఘాల నాయకులు స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా రక్షణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు

• **రూరల్ సీఐ అఫ్జలుద్దిన్**



**బెల్లంపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** ప్రజల ఆస్తులు ప్రాణ రక్షణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహిస్తున్నామని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలుద్దిన్ న్నారు.బుదవారం నెన్నెల మండలంలోని నార్వాయిపేట గ్రామంలో ఉదయం 6గంటల నుండి 8గంటల వరకు 20మంది పోలీస్ సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు రామగుండం సిపి శ్రీనివాస్ ఆదేశానుసారం,మంచిర్యాల డిసిపి భాస్కర్,బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ ల సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.నేటి సమాజాన్ని గంజాయి అనే చీడ పట్టిపీడిస్తుందని యువత గంజాయి వైపు మల్లకుండా ఉండాలని,అదేవిధంగా ఎవరు అమ్మినా,సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గంజాయి మహమ్మారి వలన యువత బంగారు భవిష్యత్తు పాడైపోతుందని దాని వలన అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు.గ్రామాలలో ఎవరైనా గంజాయి అమ్మినా,సేవించినా పోలీసులకు సమాచారం అందించాలని అలాంటివారు వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.సైబర్ క్రైం,డయల్100,షీ టీం లో పనితీరు,గుడుంబా వలన జరిగే నష్టాలు,నూతన వాహనాల చట్టం,మంత్ర తంత్రాలు,మూఢనమ్మకాలు గురించి అవగాహన కల్పించారు. తనిఖీలలో భాగంగా సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు.ఈ కార్యక్రమంలో నెన్నెల,తాళ్ల గురిజాల,టూ టౌన్ ఎస్ఐలు ప్రసాద్,రమేష్,మహేందర్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేటి కాలంలో సీసీ కెమెరాలు ఎంతో కీలకం




• **ఏసీపీ ఎ.రవికుమార్**

**బెల్లంపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** నేటి ఆధునిక సమాజంలో నేరాలు,దొంగతనాల నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని,ప్రతి ఏరియాలో సిసి కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యం అని ఎసిపి రవికుమార్,13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ లు అన్నారు.బుదవారం కాల్ టెక్స్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు ఒక్క సిసి కెమెరా100మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని,ప్రతి ఒక్కరు సిసి కెమెరాల ఏర్పాటుతో స్వియరక్షణ పొందవచ్చని అన్నారు.సిసి కెమెరాల ఏర్పాటు మనం ప్రతిరోజు ఏదో ఒకచోట స్నేహితులతో బంధువులతో కలిసి టీ తాగేంత ఖర్చు కాదు అని,సిసి కెమెరాల ఏర్పాటులో ఖర్చు విషయంలో వెనుకాడకుండా వాటిని ఏర్పరచుకున్నట్లయితే అవి మనకు అన్నివేళలా ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రతిరోజు ఎక్కడో ఒక చోట ఓ నేరం,దొంగతనం జరుగుతూనే ఉంటుందని వాటి నివారణ కోసం ప్రతీ ఒక్కరం బాధ్యతాయుతంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేర రహిత సమాజంగా తయారు చేయడానికి మనవంతు సహాయం అందుతుందిని అన్నారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,అదేవిధంగా మాజీ కౌన్సిలర్ నెల్లి రమేష్ లు సిసి కెమెరాలు ఏర్పాటుకై ఇరువురు 20వేల రూపాయలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐ అఫ్జలుద్దిన్,ఎస్ఐ మహేందర్,స్థానిక బస్తివాసులు పలువురు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో చోరీ



**బెల్లంపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా కేంద్రం నుండి కాగజ్ నగర్ వెలుతున్న ఆర్ టి సి బస్సులో బుధవారం బెల్లంపల్లి పట్టణంలో 2తులాల బంగారం,ఒక సెల్ ఫోన్ చోరీ జరిగింది. టిఎస్ 20టి 3003ఆర్ టి సి బస్సులో బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గోలేటి గ్రామానికి చెందిన మహిళ దసరా పండుగ సందర్భంగా షాపింగ్ నిర్వహించుకుని తిరిగి తన గ్రామానికి వెళ్తుండగా ఈ చోరీ జరిగినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా వన్ టౌన్ పోలీసులు కన్నాల ఫ్లైఓవర్ వద్ద బస్సులో ప్రతీ ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీలు చేసారు.



## కాళీమాత అవతారంలో అమ్మవారు





**నినాదం న్యూస్ కోరుట్ల (అక్టోబర్ 8) :** పట్టణంలోని అయ్యప్ప జ్ఞాన సరస్వతి ఆలయంలో కాళీమాత అవతారం తో దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పాలేపు రాము శర్మ మాట్లాడుతూ సరస్వతి దేవి పుట్టిన మూల నక్షత్రమైన రోజు సందర్భంగా పంచామృత అభిషేకాలు, చక్రార్చన చండీ హోమం నిర్వహించారు. అనంతరం మహిళా భక్తులు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి అక్షర అభ్యాసం నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్,శ్రీపతి రమేష్, రాచ మడుగు శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## చికెన్ షాప్ యజమానులు పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలి

- కౌటాల ఎస్సై ఎన్.మధుకర్



**సిర్పూర్, అక్టోబర్09 (నినాదం న్యూస్) :** కొమురం భీం జిల్లా కౌటల మండల కేంద్రంలోని చికెన్ సెంటర్ షాపు యజమానులు పరిశుద్ధంపై దృష్టి పెట్టాలని కౌటాల ఎస్సై మధుకర్ అన్నారు. బుధవారం చికెన్ సెంటర్ల యజమానులతో ఆయన సమావేశం అయ్యారు. రోజువారిగా మిగిలిన వ్యర్థ పదార్థాలను బయట పడేయకుండా కంపోస్ట్ తయారీ కేంద్రంలో వెయ్యాలన్నారు. బయట ఎక్కడో పడేస్తే దుర్గంధం తో ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. చికెన్ సెంటర్లలో కూడా ఈగలు వాలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధిక ధరకు మాంసం విక్రయించవద్దని, చికెన్ షాప్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని వివిధ చికెన్ సెంటర్ల యజమానులు పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**కాగజ్ నగర్ అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బుధవారం దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి మూలా నక్షత్రం పురస్కరించుకొని దుర్గామాత మండపం వద్ద శత చండి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో గుల్లపల్లి ఆనంద్ లావణ్య దంపతులు తెలుగుదేశం పార్టీ ఆదిలాబాద్ పార్లమెంటు మాజీ అధ్యక్షులు సిర్పూర్ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ పాల్గొన్నారు .ఈ సందర్భంగా సరస్వతి దేవి వద్ద పిల్లలకు నోట్ బుక్స్ ,పెన్నులు పంపిణీ చేసి, మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు.

## బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**బెల్లంపల్లి అక్టోబర్ 9 (నినాదం న్యూస్) :** నియోజకవర్గ ప్రజలు యోగక్షేమాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మాది మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమారి సూరిబాబు,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి ఆకాంక్షించారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సమీపంలోని బంగారు మైసమ్మ ఆలయంలో బుధవారం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలు దసరా,సద్దుల బతుకమ్మ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ప్రతి ఒక్కరు యోగక్షేమాలతో వర్ధిల్లాలని కోరారు. బయటి ప్రాంతాలలో వ్యాపారం ఉద్యోగరీత్యా చదువుల కోసం వెళ్లి పండుగ సందర్భంగా బెల్లంపల్లికి తిరిగి వచ్చిన వారు పండుగ అనంతరం జాగ్రత్తగా తిరుగు ప్రయాణాలు చేపట్టాలని కోరారు.ఈ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి మల్లారపు చిన్న రాజం,జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం,సిలువేరు సత్యనారాయణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవసాని ఆనంద్,ఆలయ కమిటీ చైర్మన్ గెల్లి రాజలింగు యాదవ్,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు,ప్రధాన కార్యదర్శి కె.కుమార్ స్వామి,ట్రెజరర్ అనుముల సత్యనారాయణ,కమిటీ సభ్యులు ఎం రమేష్,పి శ్రీనివాస్,సాగర్ల స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పండుగను సంతోషంగా జరుపుకోవాలి

• **జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్**



**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 09 నినాదం న్యూస్ :** దసరా పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్ లో పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళతో కలిసి హమాలీలకు బోనస్ చెక్కులు, స్వీట్ బాక్సు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దసరా పండుగను ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని, ఈ క్రమంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ పరిధిలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, చెన్నూర్, కోటపల్లి, బెల్లంపల్లి, తాండూర్ లలో గల గిడ్డంగులలో పని చేస్తున్న 44 మంది హమాలీలకు 6 వేల 500 రూపాయల చెక్కు, స్వీట్ బాక్స్ చొప్పున అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రేడ్-1 అధికారి మహిపాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడడంలో అధికారులు విఫలం

• **అసైన్డ్ భూములను పేద ప్రజలకు పంచాలి**
• **ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్**




**బెల్లంపల్లి అక్టోబర్ 8 (నినాదం న్యూస్) :** బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి శివారులోని సర్వే నంబరు 3పైకి అసైన్ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం ఎంతవరకు సమంజసం అని ఎస్సీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కోడి రమేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రభుత్వ అసైన్ భూములను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ఆ భూములను కాపాడాలని కోరుతు బుధవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం తహసిల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ అసైన్ భూమిలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేసిన ఇండ్లను తక్షణమే తొలగించి దళితులకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయ రహదారి సమీపంలో ప్రభుత్వ అసైన్ భూమిని ఆక్రమించి ప్లాట్లు చేసి విక్రయించడానికి చూస్తున్నా సంబంధిత అధికారులు నాయకులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం దారుణం అన్నారు.బెల్లంపల్లి నియోజకవర్గంలో కొంతమంది కాంగ్రెస్ నాయకుల రియల్ ఎస్టేట్ బాగోతాన్ని చోద్యం చూస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 3పైకి ప్రభుత్వ అసైన్ భూమిలో పిఓటి యాక్ట్1977,వాల్టా యాక్ట్3 2004 కి విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్న రియల్ ఎస్టేట్ ప్లాట్లు,అక్రమ నిర్మాణాలు తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.ఆకెనపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబరు 3పైకి ప్రభుత్వ భూమి లావని పట్టా భూమిగా రికార్డులో నమోదై ఉందని,నాడు ప్రభుత్వం ఎస్సి,ఎస్టి,బిసి బడుగు బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి సహాయం చేసే ఆలోచనతో భూ పంపిణీ చేసిందని పిఓటి యాక్ట్1977 ప్రకారం ప్రభుత్వం అసైన్ ద్వారా పంపిణీ చేసిన భూమిని కేవలం వ్యవసాయానికి మాత్రమే ఉపయోగించాలని,అసైన్మెంట్ పొందిన వారి వారసులు వారి వారసులు వారసత్వంగా మాత్రమే అనుభవించాలి,అంతేకాని ఈ భూమిని ఇతరులకు అమ్మడం,కొనడం నిషిద్ధమని,అదేవిధంగా ఎటువంటి నిర్మాణాలు కూడా చేపట్టడానికి వీలు లేదని అన్నారు.కాని సర్వే నెంబరు 3పైకి భూమిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూమిని నాలా యాక్ట్,డిటిసిపి అనుమతులు లేకుండా ప్లాట్లు చేసి అమాయకులకు అంటగట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించి సర్వేనెంబర్ 3పైకిలో ట్రెంచ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని లేనియెడల బిజెపి ఎస్సి మోర్చా ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సి మోర్చా కార్యదర్శి కల్లెపల్లి నవీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,పట్టణ ప్రధాన కార్యదర్శి ముడిమడుగుల శ్రీనివాస్,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు ముడిమడుగుల దీపారాణి,పట్టణ ఉపాధ్యక్షురాలు ఉప్పులేటి స్రవంతి పలువురు నాయకులు,కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పందాన్ని ఉల్లంఘించిన ఎస్ఎం యాజమాన్యం

• **అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.కిషోర్ బాబు**



**కాగజ్ నగర్ అక్టోబర్ 9 (నినాదం న్యూస్ ) :** కొమరం భీం జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని ఎస్.పి ఎం యాజమాన్యం ఒప్పందాన్ని ఉల్లంఘించి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కాగజ్నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి .కిషోర్ బాబు ఆరోపించారు. స్థానిక లారీ యజమానుల పై తప్పుడు పేపర్ ప్రకటనలు ఇస్తున్న జెకె పేపర్ మిల్, స్థానిక లారీ అసోసియేషన్ యజమానుల తో ఎస్ పి యం జె కే పేపర్ మిల్లుకు గతంలో ఒప్పందం జరిగిందని, ఒప్పందం ఉండగానే మళ్లీ లారీల కిరాయి పెంచాలని పేపర్ లోడ్ లారీలను నిలుపుదల చేసి ఎస్ పి ఎం యజమాన్యానికి ఇబ్బందులు కలగజేస్తున్నారని ఈరోజు పేపర్లో ప్రకటించిన సిర్పూర్ పేపర్ మిల్లు జెకె యజమాన్యం తప్పుడు ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఎస్ పి ఎం జెకె పేపర్ మిల్లు యాజమాన్యంతో మాకు ఎలాంటి రాతపూర్వకమైన ఒప్పందం జరగలేదని, అసలు మాకు ఎస్పిఎం జేకే పేపర్ మిల్లు తో సంబంధం లేదని ,ఎస్ పి ఎం ఆథరైజ్డ్ టెండర్లు పొందిన ట్రాన్స్పోర్ట్ వారిచే మాకు ఒప్పందం జరగాల్సి ఉందని, అలాంటి ఒప్పందం జరగకుండా, మా లారీల కిరాయి రేట్లు పెంచకుండా, స్థానికులమైన మాకు పేపర్ లోడ్లు ఇవ్వకుండా అడ్డుపడుతన్నది జెకె పేపర్ మిల్లు యాజమాన్యమే? ఆల్ ఇండియాలో ఎక్కడికైనా పేపర్ లోడ్లు ట్రాన్స్పోర్ట్ ల ద్వారా పొందే అధికారం మాకు ఉండగా కేవలం 14 ప్రాంతాలకే పరిమితం చేసి నాన్ లోకల్ లారీలకు తక్కువ కిరాయి పేపర్ లోడ్లు నింపుచు వారికి తక్కువ కిరాయి చెల్లిస్తూ మా కడుపులు కొడుతున్నది సిర్పూర్ పేపర్ మిల్లు యజమాన్యమే? ఒకవైపు చర్చలకు సిద్ధమే అంటూ మరో పక్క ట్రాన్స్పోర్ట్ యజమానుల ను మాతో చర్చలు జరపకుండా అడ్డుపడుతున్నది. 2018 ఆగస్టులో ఎస్ పి ఎం యజమాన్య బాధ్యతలు చేపట్టిన జెకె పేపర్ మిల్లు వచ్చినప్పటి నుండి స్థానిక లారీ యజమానులను అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపరుస్తూ ఇబ్బందులకు గురి చేస్తుంది. లోకల్ వాళ్లు అంటేనే వ్యతిరేకతతో ఉన్న జెకె పేపర్ మిల్లు నాన్ లోకల్ వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది, ప్రస్తుతం సిర్పూర్ పేపర్ మిల్లు లాభాల బాటలో నడుస్తుందని దేశంలోనే ఏ గ్రేడ్ పేపర్ మిల్లు గా గుర్తింపు పొందిందని చెప్పుచునే మరోపక్క కార్మికులను, స్థానిక లారీ యజమానుల ను, పట్టణ ప్రజలను మోసం చేస్తుంది. లాభాలకు కారణమైన కార్మికులకు ఈనాటి వరకు కనీస సౌకర్యమైన క్యాంటీన్ కల్పించలేదు, మిలుకు లాభాలు వస్తే దసరా బోనస్ 8.33 శాతమే ఎందుకు ఇచ్చినట్లు బోనస్ ఎక్కువ ఎందుకు ఇవ్వలేదు, ఈనాటి వరకు ఇంకా 200 మంది పర్మనెంట్ కార్మికులను ఎందుకు విదు ల్లోకి తీసుకోలేదు, 30 సంవత్సర సెలవులను 26కే ఎందుకు తగ్గించినట్లు, గత మూడు నెలల నుండి ప్రొడక్షన్ బోనస్ ఎందుకు ఆపినట్లు, ఎస్పిఎం జెకె పేపర్ మిల్లు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. లారీల కిరాయి పెరుగుదల విషయంలో ఎస్పి ఎంతో మాకు ఏదైనా ఒప్పందం ఉంటే అట్టి ఒప్పందం బహిరంగపరచాలని డిమాండ్ చేసున్నాం. రోజు రోజుకు పెరుగుతున్న అన్ని వస్తువుల ధరలతో పాటు లారీల టైర్లు, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో లారీలు నడిపి వాటిపై ఉన్న ఫైనాన్స్ కట్టడం దినదిన ఘనంగా మారటంతో లారీ కిరాయిలు పెంచాలని గత ఆరు సంవత్సరాల నుండి ఆందోళన చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా పెంచకుండా, అసలు లారీ అసోసియేషన్ నాయకులపై పిడి చట్టం, క్రిమినల్ కేసులు బనాయిస్తూ ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న జెకె పేపర్ మిల్లు యజమాన్యం మొండి వైఖరి కార్మికులు, పట్టణ ప్రజలు అర్థం చేసుకొని మేము చేస్తున్న న్యాయమేనా ఆందోళనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము.



## తెలంగాణ పండుగ సద్దుల బతుకమ్మకు ప్రాధాన్యత

• **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల టౌన్ అక్టోబర్ 09 నినాదం న్యూస్ :** ప్రకృతిలో లభించే పూలను పేర్చి దేవుడిగా కొలిచే తెలంగాణ పండుగ "బతుకమ్మ"ను సంతోషంగా జరుపుకొని, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకకు సతీమణితో కలిసి హాజరై పూజలు చేసి వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలలో 'బతుకమ్మ'కు ప్రత్యేక స్థానం ఉందని, ప్రకృతిని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గౌరవించి, పూజించే విధానం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ శాస్త్రీయ పండుగలను వేడుకగా జరుపుకొని భావితరాలకు అందించాలని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న వారిలో కలెక్టరేట్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారికి ప్రథమ బహుమతి, ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ వారికి ద్వితీయ బహుమతి, జిల్లా సంక్షేమశాఖ వారికి తృతీయ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి.రాములు, హరికృష్ణ, భూ సేకరణ ప్రత్యేక అధికారి డి. చంద్రకళ, జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గ మాత ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- వాలీబాల్ జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు
- సిఐ సుబ్బారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు



**సుల్తానాబాద్, అక్టోబర్ 09 (నినాదం న్యూస్):** దుర్గామాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వాలీబాల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తిరుమల రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవా రం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహ దాత జూపల్లి తిరుమలరావు ఆధ్వర్యంలో దు ర్గా మాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఏడవ రోజు సరస్వతి రూపంలో ఉన్న అమ్మ వారికి కుంకుమ పూజ, పిల్లలకు అక్షరా భ్యాసం వేద బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలుని ర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజల పాల్గొని దుర్గామాత ఆశీస్సులు అందు కున్నారు.ఈ కార్యక్రమానికి సిఐ సుబ్బారెడ్డి, ఎ స్సై శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు పాల్గొని అ మ్మవారి ఆశీస్సులు పొందారు.అనంతరం అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా దుర్గామాత దీవెనలతో ప్రజలు సుఖశాంతులు ఆయురా రోగ్యాలు అష్టైశ్వర్యాలు పాడిపంటలతో విరాజిల్లాలని అమ్మ వారి కరుణా కటాక్షాలు ఎప్పుడు ప్రజలపై కొనసా గాలని కోరారు. ఈ కార్యక్రమంలో మినుపాల స్వరూప ప్రకాష్ రావు, కదారి అశోక్ రావు, గుజ్జ రవీంద ్రావు, గుజ్జ విజయ్ రావు, శ్రీధర్ రావు, రమణారా వులతోపాటు మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గామాత ఆశీస్సులు అందుకున్నారు.

# సందడే... సందడి

నేడే సద్దుల బతుకమ్మ వేడుకలు • పూల విక్రయాలతో మార్కెట్లు కళకళ • నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి





**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 09 (నినాదం):** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు గురువారం ముగియ నున్నాయి. అధికార యంత్రాంగం ఏర్పాట్లలో.. మహిళలు పూల సేకరణలో నిమగ్న మయ్యారు. పేరుకు తొమ్మిది రోజులు వేడు కలైనా తొలి, చివరి రోజు రోజుకే అధిక ప్రాధా న్యం కనిపిస్తోంది. ఆఖరి రోజు బతుకమ్మలను ఆకర్షణీ యంగా, పెద్ద పరిమాణంలో పేర్చేందుకు మహిళలు పోటీ పడతారు. ఈ నేపథ్యంలో సద్దుల బతుకమ్మ వేడు కలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా మార్కెట్లలో పూల విక్రయాలు జోరుగా సాగాయి. బంతి, చామంతి, సీతమ్మ జడ, గూనుగు, గులాబీ, తదితర పూలను విక్రయిం చగా, మహిళలు తమకు తోచిన మేరకు కొనుగోలు చేశారు. మార్కెట్లన్నీ జనంతో కోలాహలంగా కనిపించాయి. అలంకరణ సామాగ్రి కొనుగోళ్లతో కంగన్ హాళ్లు బుధవారం కిటకిటలాడాయి. వస్త్ర దుకాణాల్లోనూ సందడి కనిపించింది. వేడుకలకు ఏర్పాట్లు పూర్తి సద్దుల బతుకమ్మ వేడుకలకు పంచాయతీ, మున్సిపల్, కార్పొరేషన్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మహిళలు బతుకమ్మ ఆడే ప్రధాన కూడళ్ళు, దేవాల యాల వద్ద, నిమజ్జనం చేసే చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాటు చేశారు. గురువారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు సద్దుల బతుకమ్మ పాటలు, మహిళల కోలాటాలు హోరెత్తను న్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా పోలీసు యంత్రాంగం దృష్టి సారించింది. ప్రత్యేకత కోసం మహిళల ఆరాటం వేడుకల చివరి రోజు బతుకమ్మ ఆకర్షణీయంగా కనిపిం చేలా ఉండాలని మహిళలు ఎవరికి వారే ఆరాట పడతారు. తీరొక్క పూలతో ఆకర్షణీ యంగా, అందరికంటే పెద్దదిగా ఉండాలని పోటీపడ తారు. అందుకే బతుకమ్మలను పేర్చ డంలో మహిళలు ఎవరికి వారే తమ నైపుణ్యాన్ని చాటు తారు. వివిధ రూపాల్లో బతుకమ్మను తీర్చిది ద్దుతారు. పోటీల్లో తమకే ప్రథమ స్థానం దక్కాలని ఆరాటపడతారు.





VISHWA VISHWANI
INSTITUTIONS - HYDERABAD
NAAC A+
Campus: Boston House, Thumkunta, Shameerpet Road, Hakimpet (Via), Hyderabad - 500078.
Approved by AICTE & Affiliated to Osmania University
ADMISSION NOTIFICATION FOR SPOT & CATEGORY (B) 2024-25

| ICET Code | Course | Spot | Category B 30% |
|---|---|---|---|
| VVIS | MBA | 13 | 36 |
| VVSB | MBA | 23 | 54 |
| VVIS | IMBA (BBA+MBA) | 84 | 36 |
| VVSB | IMBA (BBA+MBA) | 84 | 36 |

The Admissions will be made as per TGCHE Guidelines. Please contact the college on October 15th & 16th, 2024 between 10:00 AM to 4:00 PM for applications
VVIS - Vishwa Vishwani Institute of Systems & Mangement
VVSB - Vishwa Vishwani School of Business - Hyderabad
Call: 9849 464 333 | 9849 247 333 | 868 6666 363

## మెరుగైన సేవలు అందించాలి

సపర్ వైజర్లకు స్కూటర్లు పంపిణీ చేసిన కలెక్టర్ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 09(నినాదం):** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బుధవారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి 31 మంది ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, సఖి కేంద్రాలకు మూడు స్కూటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , ఏ.ఓ.శ్రీనివాస్, సి.డి.పి.ఓ.లు కవిత, అలేఖ్య, పుష్పలత తదితరులు పాల్గొన్నారు. **మున్సిపల్ కార్యాలయం తనిఖీ...** పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఓపెన్ ప్లాట్ల ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ వివరాలు, ఫ్యామిలీ డిజిటల్ సర్వే పైలట్ ప్రాజెక్ట్ ఆన్ లైన్ ఎంట్రీ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మేనేజర్ శివప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ సతీష్,టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ వినయ్, పాల్గొన్నారు.





## పట్ట పగలే వెన్నెల...

నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం...



మంథని మున్సిపల్ పరిధిలో పట్టపగలే వీధి దీపాలు వెలుగు తున్న పర్యవేక్షణ కరువైంది. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును అందించడానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్న విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కొన్నిచోట్ల ఆన్ ఆఫ్ స్విచ్‌లు లేక మున్సిపాలిటీకి వేల రూపాయల బిల్లులు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి.

– రాజిరెడ్డి హరీష్ నినాదం న్యూస్ (మంథని):

## యానిమల్‌తో ప్రశంసలు...

# విమర్శలూ ఎదుర్కొన్నా

నటి తృప్తి డిమ్రి వెల్లడి



యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు. యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధ పడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దాని నుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.






# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్‌ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ -హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్స్ ప్లాన్ చేస్తు న్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధిం చిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్ లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్స్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.



# ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ

క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా

భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది.

ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.



# త్వరలోనే బాహుబలి పెళ్లి...!

బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741